నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

అంతర్ రాష్ట్ర దొంగ పై పీడీ యాక్ట్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ పిడియాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాకు చెందిన అంటగిరి రాజు అలియాస్ నాగరాజ్‌కు వరంగల్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ వేణు బుధవారం చర్లపల్లి కారాగారంలో అందజేశారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు ఈ సంవత్సరం మార్చ్ మాసంలో తాళం వేసి వున్న చోరీలకు పాల్పాడటం నిందితుడిని మడికొండ పోలీసులు గత నెల 10 న ఆరెస్ట్ చేసి సుమారు ఏడు లక్షల విలువ గల 103 గ్రాముల బంగారు, 824 గ్రాముల వెండి ఆభరణాలు 19 వేల నగదును పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.

వర్గీకరణ చేయకుంటే బీజేపీనీ నీడలా వెంటాడుతాం

ఎంఎస్పీ తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్ మాదిగ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని నీడలా వెంటాడుతామని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఈర్ల కుమార్ మాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పి వరంగల్ తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్, పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, నాయకులు కలకోటగిరి, గంగారపు మల్లన్న, కొంద్ర రాజు, మిట్టపల్లి రాధిక,గద్దల కృష్ణవేణి, సుభద్ర, లింగాల ఇమాన్యుల్, యాదగిరి, లాజర్, కుమారస్వామి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-వరంగల్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వరంగల్ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, అంగన్వాడి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని లేని యెడల 2023 సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తూ వారి సమస్యలు పరిష్కరించడంలో జాప్ చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. వరంగల్ జిల్లాలో కూడా ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ప్రభు త్వం దష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లా మన్నారు అయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ జాప్యం చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారని అన్నారు. గత 45 ఏళ్లుగా ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న పేద ప్రజలకు సేవలందిస్తున్నప్పటికి, వీరికి కనీస వేత నం, పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత చట్టబద్ధమైన సౌకర్యాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించడం లేదన్నారు.తద్వారా అంగన్వాడి ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతూ చాలా వరకు నష్టపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడి కార్మికులను టీచర్స్ గా పేరు మార్చారు. కానీ టీచర్లకు సమాన పనికి సమాన వేతనం ఇతర సౌకర్యాలు మాత్రం ఈ ప్రభుత్వ ఇవ్వడం లేదన్నారు. అందుకోసమే అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు ఒక లక్ష రూపాయలు హెల్పర్లు మినీ టీచర్లకు రూ. 50 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అతి తక్కువగా ప్రకటించడం అన్యాయమని మమ్మల్ని ఉద్యోగులుగా గుర్తించడం లేదని మండి పడ్డారు. ఉద్యోగులందరూ తీవ్రమైన అసంతప్తిలో ఉన్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు రాబోతున్న క్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ప్రభు త్వాన్నికి సమ్మె నోటీసులు ఇప్పటికీ పది రోజులు అయినా ఈప్రభుత్వం చర్చలకు పిలవకుండా ఉద్యోగులను పట్టించుకోవడం లేదని అన్నారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే వరంగల్ కలెక్టర్ ఆఫీస్ ను అంగన్వాడి ఉద్యోగులు ముట్టడి కార్యక్రమం చేయడం జరిగిం దన్నారు.ఇప్పటికైనా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేని ఎడల ఇంకా దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముట్టడి అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీవాత్సవకి సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల గౌరవ అధ్యక్షురాలు బి. రుక్మిణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, కోశాధికారి వీ.లక్ష్మి, ఎల్.అనిత, స్వరూప, రేణుక, సత్యవతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం జరిగేలా చర్యలు

వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అట్రాసిటీ కేసుల పురోగతిపై వరంగల్, నర్సంపేట, మమునూర్,. వర్ధన్నపేట్ డివిజన్‌ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంటరానితనం, మూఢ నమ్మకాలు, అట్రాసిటీలపై చర్చకు కమిటీ సమావేశం ఒక మంచి వేదిక అని అన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాల న్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలిపారు. సామాజిక బహిష్కరణలు విధిస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాల న్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందిం చాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వ హిస్తున్నట్లు, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని, ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు హాజరవ్వాలని ఆయన అన్నారు. 2013 నుండి ఇప్పటి వరకు 7 గురు బాధితులకు రూ. 8 లక్షల పరిహారం మంజూరు చేసినట్లు, ఇందులో 3 గురు ఎస్టీ,4 మంది ఎస్సి బాధితులు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలీస్ డిప్యూటీ కమిషనర్ పి.రవీందర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపిం చేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ని వరంగల్ డివిజన్ పరిధిలో 2, నర్సంపేటలో 7, మమునూర్‌లో 16,. వర్ధన్నపేట్ డివిజన్ పరిధిలో 2 కేసులు వివిధ దశలలో విచారణలో ఉన్నాయన్నారు.

ఈ సమీక్షలో సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీవాత్స కోట,జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిడబ్ల్యూ ఎంసీ అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, డీటీడబ్ల్యూ ఓ ప్రేమకళ,ఏసీపీలు తిర్మల్, సతీష్ బాబు, కిషన్, రఘు చందర్, కృష్ణ, జిల్లా ఎస్సి అధికారి సురేష్, జిల్లా సంక్షేమ అధికారి శారద, సంబంధిత అధి కారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, భూక్య హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





కమ్యూనిస్టులు త్యాగానికి మారుపేరు

సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య

నవతెలంగాణ - మట్టెవాడ

సమాజ హితం కోసం, ప్రజల శ్రేయస్సు కోరి, ప్రజా సమస్యల పరిష్కారానికి చివరివరకు పోరాడే వారే కమ్యూనిస్టులని అవసరమైతే త్యాగానికి కూడా వెనకాడరని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. వరంగల్ జిల్లా రంగశాయిపెట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో 3 రోజుల రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు బుధవారం స్థానిక రామసురేందర్ భవన్లో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ప్రారంభమైన మొదటి రోజు క్లాస్‌కి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజం కోసం, సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది కమ్యూనిస్టులే అన్నారు. సేవకు, త్యాగానికి ప్రతిరూపం కమ్యూనిజం అని అన్నారు. పోరాటాలతో పుట్టుకొచ్చిన పార్టీ నేటికీ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తోందని అనరు. దోపిడీకి వ్యతిరేకంగా, వర్గ ప్రయోజనాల కోసం నిస్వార్థంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత రాజకీయాలన్నీ డబ్బుతో ముడిపడి ఉన్నాయని, తాత్కాలిక ప్రయోజనాలు ఆశ చూపి బూర్జువా పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని విమర్శించారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. పాలకుల దోపిడీని నిర్మూలించేందుకు అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమించాలని, సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ గా సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు ధర్మారపు సాంబమూర్తి, సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యూష, మన్సూర్ జ్యోతి, గణేపాక ఓదెలు, శాఖ కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కృషి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.సఫాయి మిత్ర సురక్ష షేహర్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల భద్రత, శ్రేయస్సు కోసం బల్దియా ఆధ్వర్యంలో బుధవారం ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో బల్దియా ప్రధాన కార్యాలయం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరం (హెల్త్ క్యాంప్)ను మేయర్ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, ఎండోస్కోపీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ హాస్పిటల్ వారి సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని, కార్పొరేషన్‌లో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హాస్పిటల్ వారిని కోరడం జరిగిందని, హాస్పిటల్ యాజమాన్యం డిస్కౌంట్ ద్వారా మున్సిపల్ సిబ్బందికి కార్డులను అందజేస్తే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. శానిటేషన్ సిబ్బంది కి కార్పొరేషన్ ద్వారా హెల్త్, సానిటేషన్ కిట్లను అందజేయడం జరుగుతుందని, ఇంటి పనులతో పాటు శానిటేషన్ విధులు నిర్వహిస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్యాన్సర్ పరీక్షలతో పాటు ఇతర పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసు కుంటున్నామని మేయర్ అన్నారు.

కమిషనర్ రిజవాన్ బాషా మాట్లాడుతూ శానిటేషన్ విభాగం లో మహిళ సిబ్బంది పెద్ద సంఖ్యలో విధులు నిర్వహిస్తున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణ దష్ట్యా క్యాన్సర్, గాస్ట్రో పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, డయా గ్నోసిస్ తోపాటు మందులు కూడా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు.అందేలా చూస్తామని, ఉద్యోగుల తో పాటు వారి కుటుంబసభ్యులు కుడా ఆరోగ్యంగా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశ్యం అని, హెల్త్ కార్డ్‌లు అందజేయడానికి ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీ యమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సెక్రెటరీ విజయ లక్ష్మి, బయలజిస్ట్ మాధవ రెడ్డి, హెచ్ఓరమేష్, ఎస్.ఐ శ్యామ్ రాజ్‌తో పాటు ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ అవినాష్ తిప్పని,డాక్టర్ రాహుల్ నారాయణ్, క్లినికల్ ఆంకాలజీస్ట్ డాక్టర్ సుచిత్ర తిప్పని, హేడ్, నెక్ సర్జరీ అంకాలజీస్ట్ డాక్టర్ అభినవ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

నవతెలంగాణ - పర్వతగిరి



పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని చింత నెక్కొండ సర్పంచ్ గటిక సుష్మ మహేష్ అన్నారు. గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవారం జిల్లా స్వచ్ఛ భరత్ మిషన్ గ్రామీణ్ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా అవగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ప్రతిఒక్కరు మరుగుదొడ్లను నిర్మాణం చేసుకున్న క్రమంలో బహిరంగ మలవిసర్జన చేయకుండా వుండాలని, నిర్మించుకున్న మరుగుదొడ్లను వాడుకోవాలన్నారు. నీటిని అవసరం అయినంతవరకే పొదుపుగా వినియోగించుకోవాలని, వర్షపు నీటిని ఇనుకుడు గుంతలకు మళ్ళించి భూ గర్భ జలనీటిని పెంచాలని,చెత్తా చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలో వేయాలని తెలిపారు.మన చుట్టపక్కల ఉన్న పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అలాగే, విజ్ఞత పాటిస్తూ ప్రజలలో చైతన్యం చేస్తూ స్వచ్ఛ భారత్ మిషన్ గురించి ప్రచారం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, ఉపసర్పంచ్ దేవేందర్,ఎంపిటిసిలు మౌనిక, సుభాషిణి, వార్డుసభ్యులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికార్డుల తనిఖీ

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారిని కటకం కల్పన రికార్డుల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలను పరిశీలిం చారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు నిధులను వినియోగించుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది సహకారంతో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తించాలని, రోజువారిగా చేసిన పారిశుద్ధ్య పనులను కార్యదర్శి ఆప్ నందు అప్లోడ్ చేయాలని తెలిపారు. గ్రామంలో ఉండే పన్నులు, పన్నేతరములు సకాలంలో వసూలు చేసి ఖజానా యందు జమ చేయాలని అన్నారు. గత సంవత్సరం పన్నులు వసూలు చేయకుండా పేరుకపోయిన బకాయిలను వెంటనే వసూలు చేసి, గ్రామపంచాయతీకి బకాయిలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం రికార్డు పరిశీలనలో భాగంగా సంతప్తి వ్యక్తం చేశారు.పల్లె ప్రగతి పనులలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ నర్సరీ, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనం, స్మశాన వాటికలను సందర్శించి పరిశీలించారు. డిపిఓ వెంట డిఎల్‌పిఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ పసరగొండ రవి, పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, గ్రామ సర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబు, బిల్ కలెక్టర్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రాములు, ఆఫీస్ సభార్డినేట్ షఫీ, రవిబాబు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు పై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రావూరులో సర్పంచ్ బండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేసే విధానం పై ప్రజలకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల గ్రామ ఇంచార్జిలు మోటపోతుల మనోజ్ కుమార్, జంగిలి యాకయ్యలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో గడ్డి యాకయ్య, గొలుసుల రంజిత్ కొమ్ము భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని హట్యా తండాలో సర్పంచ్ బాదా వత్ నీలమ్మ వెంకట్రాం ఆధ్వర్యంలో గుగు లోత్ కిషన్ నాయక్, చిడి మిల్ల అశోక్ పాల్గొని అభివృద్ధి కార్యమాలపై అవగాహన కల్పించారు. అనంతరం గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సర్పంచ్ ఉమ, ఎంపిటిసి లావణ్య స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.



లేబర్ కార్డు దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ - మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్ తూర్పు కోట పోచమ్మ దేవాలయ సమీపంలో లేబర్ కార్డు ఎన్రోల్మెంట్ కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 37వ డివిజన్లో గడపగడపకు తిరుగుతున్న సందర్భంలో చాలామంది ప్రజలు లేబర్ కార్డుకు సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చారని దానిలో కొందరు కార్డు గడువు పూర్తయిన వారు మరికొందరు అప్లై చేసుకోని వారు ఉన్నారని, వారందరి సమస్య పరిష్కారం కోసం నేడు ఖిలా వరంగల్‌లో ఈ లేబర్ కార్డు దరఖాస్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు ఏ అవసరం ఉంటే అవసరం అనుగుణంగానే తాను పనిచేస్తానని ఎమ్మెల్యే అన్నారు. గతంలో సైతం తాను గుడిసెవాసుల కోసం పట్టాలు ఇప్పించడమే ధ్యేయంగా దరఖాస్తు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి దరఖాస్తుకు అయ్యే మొత్తాన్ని తన వ్యక్తిగతంగా భరించానని, నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తనకి నిరుపేదల కష్టాలు తెలుసని అందుకే వారికి లబ్ధి చేకూరాలని దఢ సంకల్పంతో ఈ దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, దరఖాస్తుకు అయ్యే ఖర్చును మొత్తం తానే బరిస్తానని, ఎవ్వరు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు. లేబర్ కార్డు ఉన్నవారికి వివాహం జరిగిన, ప్రసూతి,ప్రమాదవశాత్తు గాయాలైన, ప్రమాదవశాత్తు మరణించిన, అంగవైకల్యం కలిగిన, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్,భవన నిర్మాణ కార్మికులకు ఇలా ఎంతో మందికి ఎన్నో సదుపాయాలతో లేబర్‌కార్డు ద్వారా లబ్ధి పొందవచ్చునని ఈ సందర్భంగా ప్రజలందరూ ఈ దరఖాస్తు కేంద్రాన్ని ఉపయోగించుకొని తమ లేబర్ కార్డు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, డివిజన్ నాయకులు ముఖ్య నాయకులు మహిళా నాయకులు దేవాలయ చైర్మన్లు యూత్ నాయకులు హాజరయ్యారు.



అంగన్వాడీల బతుకులు అయోమయం

45 ఏళ్లుగా వెట్టి చాకిరి
ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
పాలకుల మాటలు హాస్యాస్పదం

నవతెలంగాణ - చెన్నారావుపేట



గ్రామాలలో ఎల్కేజీ, యూకేజీ చిన్నారులకు విద్య బోధన కంటే ముందే వారిని పాఠశాలకు వెళ్లడానికి బోధన కేంద్రాలుగా 2 సెక్టార్లలో,59 అంగన్వాడి కేంద్రాలు 56 మంది టీచర్లు, 54 ఆయాలు మండలంలో పనిచేస్తున్నాయి. గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందించడం మొదలుకొని చిన్నారులు పెరిగి, పెద్దయి పై చదువులకు వెళ్లే వరకు అంగన్వాడి కేంద్రాలు అత్యంత కీలకంగా పనిచేస్తాయి, ముఖ్యంగా చిన్నారులు గర్భిణీలకు పోషక పదార్థాలు అందజేయడంలోనూ వీరు ప్రధాన భూమిక పోషిస్తారు. పాఠశాలలోని చిన్నారులకు మూతి, ముక్కు కడిగి అన్ని రకాలుగా ఆలన పాలన చేసే ఈ శాఖకు బడ్జెట్ కేటాయించక పోవడంలోను పాలకులు వివక్ష చూస్తున్నారు. ఈ రంగంలో పని చేస్తున్నవారు. అత్యధికులుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు కావడం విశేషం, శ్రీ శిశు సంక్షేమ శాఖతో పాటు అనేక సంక్షేమ పథకాలకు ప్రచారం కల్పించడమే గాక అమలు చేయడంలోనూ వీరు ప్రధానంగా ఉంటారు. అన్ని పనులు నిర్వహిస్తున్నప్పటికీ వీరికి కనీస వేతనం టెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కనీస సౌకర్యాలు అమలు కావడం లేదు, ఇక్కడ అంగన్వాడి టీచర్లకు గ్రాట్యుటీ చెల్లించడం లేదు, అంగన్వాడి కార్యకర్తలను టీచర్లుగా పిలవాలని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పి వారికి కనీస వేతనాలు అమలు చేయకపోవడం బాధాకరం, అడగకపోయినా ఆర్టీసీ నీ ప్రభుత్వంలో విలీనం చేశారు. వీఆర్ఏలు క్రమబద్ధీకరణ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఇందు చేసిన ప్రభుత్వానికి 100% మహిళలు ఉన్న అంగన్వాడి వ్యవస్థపై ఎందుకు దృష్టి సారించడం లేదని తెలియడం లేదు.

45 సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఊడిగం చేస్తూ 40 రోజుల క్రితం ఉద్యమంలోకి వచ్చిన అటెండర్ కు 30 వేల వేతనం తీసుకుంటున్నారు. వీరికి మాత్రం నెలకు 11000 అందించి అవమానపరుస్తున్నారు. వారి పిల్లలు వేసుకునే బట్టలు, తీసుకుని ఆహారం దయనీయంగా ఉంది. ప్రభుత్వ శాఖలో ఉంటూ పని చేస్తున్న ఉద్యోగుల మధ్య గీతలు గీస్తుంది. మహిళలు అంగన్వాడి రంగంలో వేతనాలు పెంచకుండా ప్రభుత్వం వివక్ష కనబడుతుంది. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలుచేసి, ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని, 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం కోరుకుంటుంది.



ఆరోగ్య మేళాల్లో సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ - మట్టెవాడ

ప్రజలు ఆరోగ్య మేళాలో అందే వైద్య సేవలను వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలియజేశారు. 'ఆయుష్మాన్ భవ' కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా లోని పిహెచ్‌సి లు, యూపిహెచ్‌సిలు , హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో 'ఆరోగ్య మేళలు' నిర్వహించారు. ఆరోగ్య మేళాల గురించి డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాలలో మేళాలను నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా ఎన్‌సిడి స్క్రీనింగ్, బీపీ, షుగర్ క్యాంపులలో మందుల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే టెలికన్సల్టేషన్ ద్వారా పొగాకు వాడటం వల్లే వచ్చే అనర్థాలు టిబి, సీజనల్ వ్యాధులు, క్యాన్సర్ ఇతర సేవల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు.

ప్రజలు ఈ ఆరోగ్యమేళల్లో లభించే సేవలను వినియోగించుకోవాలని 63 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో డాక్టర్లు అందుబాటులో ఉన్నందున వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ఎం డి.యాకూబ్ పాషా, టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి ఉమాశ్రీ, డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, డెమో వి.అశోక్ రెడ్డి, పల్లె దావఖన వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ! దాసరి మల్లికార్జున్, తండ్రి:చరణప్ప గారు ఇంటి నెంబర్ : 11-17-100 మరియు ఖాళీస్థలం 82.16 గజముల విస్తీర్ణం గలది, కాశీబుగ్గ, వరంగల్ మహా నగర పాలక సంస్థలో గల దానిని ఈ క్రింది తెలుపబడిన హద్దులు గలది. 1) దారం ఉపేంద్ర, భర్త : మదన్ మోహన్ (కీర్తి శేషులు) మరియు 2) దారం వేణుగోపాల్, తండ్రి : మదన్ మోహన్ (కీర్తి శేషులు), గార్ల వద్ద నుండి విక్రయ దస్తావేజు నెంబర్ : 3234/2018, తేదీ : 16-02-2018 మరియు సాజిదా బేగం గారి తరపున ఆమె Agreement of Sale cum G.P.A Holder దారం మదన్ మోహన్ గార్ల నుండి విక్రయ దస్తావేజు నెంబర్ : 465/2014, తేది : 17-01-2014 ద్వారా కొనుగోలు చేసినారు. కానీ ఇట్టి ఆస్తికి సంబంధించిన పూర్వపు అసలు విక్రయ దస్తావేజులు అనగా దస్తావేజు నెం. 399/2000, తేది:29-01-2000 వ్రాయించి ఇచ్చిన వారు బెజ్జంకి కనకయ్య, వ్రాయించుకున్న వారు సాజిదా బేగం మరియు Agreement of Sale cum G.P.A No. 933/2012, dt : 8-2-2012 గలవి ఎక్కడో పోయినవని మరియు దొరకడం లేదని దాసరి మల్లికార్జున్ గారు తెలియజేయుచున్నారు. దాసరి మల్లికార్జున్ గారు Inthejarganj పోలీస్‌స్టేషన్‌లో ఇట్టి విషయాన్ని ఫిర్యాదు చేసినారు. మరియు పోలీస్ స్టేషన్ వారు కూడా ధ్రువీకరణ పత్రం vide No. 15201108231235023850 జారీ చేసినారు. కావున ఒకవేళ అట్టి ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో లేక అట్టి ఒరిజినల్ దస్తావేజులు ఎవరి స్వాధీనములో ఉన్నచో వారు ఈ ప్రకటన తారీఖు నుండి వారం (7) రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకి వచ్చి లిఖిత పూర్వకముగా అభ్యంతరములు తెలుపగలరు. సకాలములో అభ్యంతరములు రానిచో అసలు దస్తావేజు ఎక్కడో పోయినదని మరియు అట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరాలు లేవని నమ్మి Adithya Birla Housing Finance Ltd., Warangal, వారు దాసరి మల్లికార్జున్ గారికి, వారి యొక్క నియమ నిబంధనల ప్రకారం అప్పు Mortgage లోన్ మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోగలరు.

ఇంటి యొక్క హద్దులు : విక్రయ దస్తావేజు నెంబర్ : 3234/2018 ప్రకారముగా

తూర్పు : సయ్యద్ అన్వార్ గారి ఇంటి నెం.11-17-99,పడమర : దాసరి మల్లికార్జున్ గారి ఇంటి నెం. 11-17-100/1, ఉత్తరం : పోచమ్మ దేవాలయం, దక్షిణం : 40 ఫీట్ల రోడ్

విక్రయ దస్తావేజు నెంబర్ : 465/2014 ప్రకారముగా

తూర్పు : మిగతా భాగం ఇల్లు నెం. 11-17-100(పార్ట్), పడమర : 20 ఫీట్ల రోడ్, ఉత్తరం: పోచమ్మ దేవాలయం, దక్షిణం : 40 ఫీట్ల రోడ్

(Adithya Birla Housing Finance Ltd., Warangal వారి అనుమతితో)

దుస్సా జనార్ధన్, అడ్వకేట్
ఇ.నెం. 1-7-1246, ఫ్లాట్ నెం. బి-33
బాలసముద్రం, హన్మకొండ
సెల్ : 9849494941

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

సూర్యనాయక్ తండాలో కార్డన్ సెర్చ్

35 లీటర్ల నాటు సారా, 30 కేజీల చక్కెర పట్టివేత, ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో బుధవారం కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ తెలిపారు. గుడుంబా స్థావరాలపై దాడులు జరపగా 35 లీటర్ల నాటుసారా, 30 కేజీల చక్కెర, గుడుంబా తయారీకి ఉపయోగించే ఇన్స్టంట్ డ్రై యస్ట్ పౌడర్ ను పట్టుకొని సీజ్ చేశారు. అజ్మీర ప్రమీల, మాలోతు రాజు, మాలోతు భాస్కర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ నాటు సారా తయారు చేసిన, విక్రయించిన పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాటు సారాను నిర్మూలించుటకు గ్రామ ప్రజలు, యువకులు, మహిళా సంఘాలు పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు. ఈ దాడులలో దామెర ఆత్మకూరు ఎస్సైలు రాజేందర్, ప్రసాద్, రాకేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గిద్దెమారి సురేష్ బుధవారం హనుమకొండ జెడ్పీ చైర్‌పర్సన్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సురేష్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందకట్ల రవి, ఉపసర్పంచ్ సుమన్, నాయకులు సదానందం పాల్గొన్నారు.



రైతులను కంటికి రెప్పలా

కాపాడుతున్న సీఎం కేసీఆర్

ఎమ్మెల్యేలు చల్ల, గండ్ర, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -పరకాల

రైతులను కంటికి రెప్పలా కాపాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు చల్ల ధర్మారెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల, భూపాలపల్లి, నియోజకవర్గ ఎమ్మెల్యేలు చల్లధర్మ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ నెప్పాని హైమావతి సత్యనారాయణ,నందం, కమిటీ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారోత్సవం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే రాష్ట్ర రైతు సంక్షేమ ఫలాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రైతుల అభివద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని అన్నారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనతోనే ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని అన్నారు. మరింత సుపరిపాలన అందించేందుకు పరకాల మున్సిపల్ పట్టణాన్ని కార్పొరేటర్ల దీటుగా తీసుకువచ్చేందుకు రూపకల్పన జరుగుతుందని అన్నారు. తద్వారా పరకాల అభివద్ధి మరింతగా జరిగేందుకు వీలుంటుందని అన్నారు. దేశంలో ప్రజలు, రైతులు ఆనందంగా సంతోషంగా ఉండాలని భారత్ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, వివిధ శాఖల చైర్మెన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు చేయడం సరికాదు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం



నవతెలంగాణ - హన్మకొండ

నాలాలపై అక్రమ కట్టడలు చేపట్టిన వారే మాపై ఆరోపణలు చేయడం భావ్యం కాదని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. పరువు నష్టం దావా కేసులో భాగంగా బుధవారం అదాలత్ లోని హన్మకొండ జిల్లా కోర్టుకు హాజరైన దాస్యం తన వాగ్మూలం ఇచ్చి మాట్లాడారు. హనుమకొండ నాయింనగర్ లోని పెద్ద నాలాపై చైతన్య డిగ్రీ కళాశాల యాజమాన్యం అక్రమ నిర్మాణం చేసిందని తెలిపారు. 2016 సెప్టెంబర్ లో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా అక్రమంగా కట్టిన ఈ నిర్మాణాల వలన ప్రవహించే నీరు అంతా నయీమ్ నగర్ లో లోతట్టు ప్రాంతాలలోనీ ఇళ్లలో చేరిందన్నారు. దీంతో కళాశాల నాలాల పైన అక్రమ నిర్మాణాలు కట్టడం వల్ల పక్కనే ఉన్న ఇండ్లలోకి మురుగునీరు చేరి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్పటి భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను పరామర్శించడానికి వచ్చిన మంత్రి కేటీఆర్ నాలాలపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. అధికారులు అందరితో కలిసి నాలాల పర్యవేక్షణకు వెళ్లడం జరిగిందని, ఆ సమయంలో చైతన్య డిగ్రీ కాలేజ్ యజమాని పురుషోత్తం రెడ్డి ఉద్దేశపూర్వకంగా తనపై తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. న్యాయస్థానంపై పూర్తి నమ్మకంతో ఈ తప్పుడు ఆరోపణలపై పురుషోత్తం రెడ్డిపై నాడు పరువు నష్టం దావా వేయడం జరిగిందని తెలిపారు. నేడు జిల్లా కోర్టులో జడ్జ్ గారికి సాక్షాధారాలు అందించామని, అక్టోబర్ 3న మళ్లీ కోర్టుకి హాజరుకావాలని జెడ్జీ సూచించారని అన్నారు.



చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వివాహలు జరిగే మండపాల్లో వధువు, వరుడికి ఏర్పాటు చేసిన గదుల్లో వున్న బ్యాగుల్లో బంగారు అభరణాలు, డబ్బు చోరీలకు పాల్పడిన దొంగను సిసిఎస్, కేయూసి, సుబేదారి పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి రూ.2లక్షల10వేల విలువగల ఇరువై గ్రాముల బంగారు, 58గ్రాముల వెండి అభరణాలతో పాటు, రూ.13వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్ బుధవారం వివరాలను వెల్లడించారు. వరంగల్ పట్టణం కరీమాబాద్ ప్రాంతానికి చెందిన గౌరి శంకర్ రోజు కూలీగా పనిచేస్తూనే వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటు పడ్డాడు. డబ్బును సులువుగా సంపాదించడం కోసం వివాహలు జరిగే కళ్యాణ మండపాలను ఎన్నుకున్నాడు. ముందుగా నిందితుడు కళ్యాణ మండపానికి అతిథిగా హజరయి పరిచయస్తుడిగా అందరితో పలకరిస్తూ అదును చూసి వధువు, వరుడు బసచేసే గదుల్లోకి చొరబడి అందులో వున్న పెండ్లికి సంబంధించిన వ్యక్తుల బ్యాగుల్లో వున్న బంగారు అభరణాలు, డబ్బు చోరీ చేసేవాడు. ఈ తరహలో నిందితుడు గత మార్చి 3వ తేదీన కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఈ నెల 3న సుబేదారిలో పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణ మండపాల్లో చోరీకి పాల్పడ్డాడు. ఈ చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలిస్ అధికారులు నిందితుడుని కేయూసి జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్, కేయూసి ఎస్ఐ విజయ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ యాదగిరి, ఏఏఓ సల్మాన్ పాషా, ఎఎస్ఐ గోపాల్‌రెడ్డి, హెడాకానిస్టేబుళ్ళు రోషన్ అలీ, జంపయ్య, కానిస్టేబుళ్ళు శ్రీకాంత్ నజీర్, చంద్రశేకర్, శ్రీనివాస్, సదానందం, ఐటీ కోర్ సిబ్బంది నగేష్,ప్రవీణ్‌ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

చంద్రబాబు అరెస్టుని నిరసిస్తూ ధర్నా...

నవతెలంగాణ-కాజీపేట

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ కాజీపేట ఫాతిమా జంక్షన్‌లో టీడీపీ వరంగల్ పార్లమెంట్ రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షులు రామావత్ నరేష్ నాయక్, సీనియర్ నాయకులు చిలువేరు మహేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి భైరపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం రహదారి దిగ్బంధ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి హనంకొండ సాంబయ్య పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రజలు జగన్‌కి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, నాయకులు ప్రకాష్, చందు, వీరన్న, మహేష్, సురేష్, నందు, రజనీకాంత్, మహేందర్, మోహన్, సతీష్, రత్నాకర్, దివాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపి.. చర్చలు జరపాలి

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పది రోజులుగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపి తమ యూనియన్‌తో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి అంగన్వాడి ఉద్యోగులు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల గౌరవాధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ వారి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. అంగన్వాడి సెంటర్ల తాళాలు వేసి ఉంటే వాటిని పగలగొడుతూ పనులను వేరే వారితో చేయించాలని చూస్తుందని అన్నారు. దీన్ని అంగన్వాడి ఉద్యోగులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెన్ఫిట్ టీచర్లకు రూ. 10లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 18వ తేదీన అంగన్‌వాడీ ఉద్యోగ నాయకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని ఒప్పందానికి వచ్చారన్నారు. ఆ ఒప్పందాన్ని అమలు చేయకుండా ఒప్పందంలో లేని అంశాలని చేర్చి అంగన్వాడి ఉద్యోగులకు అన్యాయం చేశారని అన్నారు. నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ వ్యవస్థను బలోపేతం చేసేలా నిధులను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీ2యూ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి, పుల్లా అశోక్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కే రమాదేవి, కే జమున, ఎన్ శోభారాణి, సమ్మక్క, పూజారి రమాదేవి, ఎస్ కిరీట, స్వరూపారాణి, నిర్మల, కే శోభారాణి, శ్రీలేఖ లతోపాటు అంగన్వాడి టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

రోగి మృతిపై కొనసాగుతున్న పోలీసుల విచారణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని శ్రీసాయి జనరల్ ఆస్పత్రిలో రోగి మృతిపై హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పర్యవేక్షణలో పోలీసు దర్యాప్తు బృందాలు మూడవ రోజు బుధవారం విచారణ చేపట్టాయి. బలమైన ఆధారాల కోసం దర్యాప్తును వేగవంతం చేశారు. పరారీలో ఉన్న వైద్యుడు శంకర్‌ను పోలీసులు కరీంనగర్‌లో అరెస్టు చేసి విచారణ నిమిత్తం హసన్‌పర్తిలోని శ్రీసాయి జనరల్ మెడికల్ షాపుకు తీసుకు వచ్చారు. సీజ్ చేసిన ఆస్పత్రిలో నిర్వహిస్తున్న లక్ష్మీసాయిశ్రీ మెడికల్ షాపును తెరిపించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ పర్యవేక్షణలో వైద్యుడు శంకర్ స్టేట్‌మెంట్‌ను తీసుకున్నారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ వైద్యుడికి పలు ప్రశ్నలు సంధించారు. బీఏఎంఎస్ చదివిన మీరు ఇంగ్లీషు మందులు ఎలా రెఫర్ చేశారని, రోగి ఆసుపత్రికి వచ్చిన పరిస్థితిని వైద్యుడు రోగికి ఇచ్చిన ఇంజక్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయుర్వేదిక్ మెడిసిన్ చదివిన వైద్యుడిగా ఇంగ్లీషు మందులు ఎలా రెఫర్ చేశావని, ఆస్పత్రిలో నిర్వహిస్తున్న మెడికల్ షాప్‌లో ఫార్మసిస్టు లేకుండా డ్రగ్ రోగికి ఎలా ఉపయోగివచావని, మెడికల్ షాపులో కొనుగోలు చేసి విక్రయిస్తున్న మెడిసిన్‌కు బిల్లులు ఏవని ప్రశ్నించారు. రోగికి డ్రగ్ వేసినపుడు మృతి చెందిన విషయంపై మెడికల్ షాపు ఫార్మసిస్టు శ్యామలకు జరిగిన సంగతి తెలుసా అని, పీజీ స్టూడెంట్‌గా ఉన్న రవితేజ పేరుపై క్లినిక్ ఎలా నిర్వాహిస్తారని ప్రశ్నించారు. దీంతో సదరు వైద్యుడు అత్యవసర పరిస్థితిలో రోగికి ఇంజక్షన్ వేసానని రోగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో 108 అంబులెన్స్‌కు సమాచారమందించి బ్రతికించే ప్రయత్నం చేసానని తెలిపారు. ఎంజీఎం ఆసుపత్రిలో రోగి మృతి చెందడంతో ఈ ఘటనపై ఫార్మసిస్టుకు సమాచారం అందించగా ఆమె అందుబాటులో లేరని తెలిపారు. మెడికల్ షాపులో కొనుగోలు చేసిన అన్ని మెడిసిన్‌కు బిల్లులు ఉన్నాయని ప్రస్తుతం బిల్లులు అందుబాటులో లేవని సమయం ఇస్తే బిల్లులు చూపిస్తానని వైద్యుడు తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న శ్రీసాయి జనరల్ ఆస్పత్రి రవితేజ అజమాయిషీలో నడుస్తుందని ఆయన పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహి స్తున్నట్లు వైద్యుడు తెలిపారు. లక్ష్మీసాయిశ్రీ మందుల షాపును ఫార్మసిస్టు శ్యామల నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

లక్ష్మీసాయిశ్రీ మందుల షాపు సీజ్

హసన్‌పర్తి శ్రీసాయి జనరల్ ఆస్పత్రిలో నిర్వహిస్తున్న లక్ష్మీసాయిశ్రీ మెడికల్ షాపును బుధవారం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ మందుల షాపు లైసెన్స్ రద్దు చేసిన షాపును సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపీ, మరో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్, ఎస్సై ఎండీ.వలీ, ఏఎస్సై పర్యవేక్షణలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ తనిఖీలు నిర్వహించారు. మందుల షాపులోని కాలం చెల్లిన డ్రగ్స్‌పై ఆరా తీసారు. ఆసుపత్రిలో కొనుగోలు చేసిన డ్రగ్స్‌కు ఎటువంటి బిల్లులు లేవని, ఫార్మసిస్టు పర్యవేక్షణ లేకుండా ఆయూర్వేద వైద్యుడు శంకర్ రోగికి ఇచ్చిన డ్రగ్‌తో మృతి చెందడంపై వచ్చిన ఫిర్యాదుపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సీరియస్ అయ్యాడు. పీజీ చేస్తున్న వైద్య స్టూడెంట్ పేరుపై జనరల్ ఆసుపత్రి నిర్వహించడం, నిపుణుడైన ఫార్మసిస్టు పర్యవేక్షణ లేకుండా రోగికి డ్రగ్ ఇంజక్టు చేయడం చట్ట విరుద్ధమైనదని, రోగి ప్రాణాలు కాపాడడంలో విఫలమైన సదరు వైద్యుడు శంకర్, పీజీ స్టూడెంట్ డాక్టర్ రవితేజ, ఫార్మసిస్టు శ్యామలపై చర్యలు తీసుకుంటామని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ వెల్లడించారు. అనంతరం మెడికల్ షాపు లైసెన్స్‌ను రద్దు చేసి షాప్‌ను సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ తనిఖీలలో ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సై ఎండీ.వలీ, ఏఎస్సై జనార్దన్, హెడ్‌కానిస్టేబుల్ విద్యాసాగర్, కానిస్టేబుల్ సోమయ్య, ధనుంజయ, పంచ్ నాగరాజు ఉన్నారు.

నిజాయితీపరులకే ఓటు వేయాలి

ఎంపీపీ మార్క సుమలత



నవతెలంగాణ-ఆత్మకూర్

ఓటును వినియోగించుకోకపోవడం వల్ల అవినీతిపరులు అందలం ఎక్కుతారని ఓటును అందరు వినియోగించుకోని నిజాయితీపరులను ఎన్నుకోవాలని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ అన్నారు.బుధవారం ఆత్మకూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు మండలంలోని మహిళా సంఘాల నేతలు తాము ఓటు హక్కును వినియోగించుకుని తోటి మహిళలు కూడా ఓటు వేసేలా వేయిస్తామని ప్రమాణం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో శక్తివంతమైనదని దానిని వినియోగించుకొని ప్రజా సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పార్లమెంటులో 33 శాతం మహిళా బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా సీఎం కేసీఆర్, కూతురు ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం లలితాదేవి, ఏపీవో రాజిరెడ్డి, సీఏ లు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు వేలేరు విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-వేలేరు

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహిం చిన హనుమకొండ జి ల్లాస్థాయి స్వీప్ సాంగ్స్ అండ్ పోయెమ్ కాంపిటీషన్స్‌లో వేలేరు జెడ్పి హెచ్ఎస్ విద్యార్థిని పల్లా సాహిత్యకు మొద టి స్థానం లభించగా రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపికైంది. కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతులమీదుగా మె మొంటో, సర్టిఫికేట్ కూడా అందుకున్నారు. బుధవారం సాహిత్యను, తెలుగు ఉపాధ్యాయులు పోతుల ఉమాదేవిని హెచ్ఎం రాజన్న ఉపాధ్యాయులు అభినందించారు.

పైప్ లైన్ వేయాలని పనులను అడ్డగింత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని బోయ కాలనీ కి వెళ్లే దారిలో జరుగుతున్న రోడ్డు పనులలో వరద కాలువ నీరు వెళ్లే పైపులైను తొలగించారు. కొత్త పైప్ లైన్ వేస్తామని చెప్పి పైపులైను వేయకుండా రోడ్డు పనులు చేపడుతుండడంతో ఆగ్రహించిన బోయ కులస్తులు బుధవారం రోడ్డు పనులను అడ్డుకున్నారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించారు. పైపులైను వేయకుండా రోడ్డు నిర్మాణం చేపడితే కాలనీ నుండి వచ్చే వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని, దీంతో ప్రజలకు ఇబ్బందిగా మారుతోందని ఆగ్రహించారు. విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ సుమన్ అక్కడకు చేరుకొని కాలనీ వాసులతో మాట్లాడి పైపులైను వేసాకే రోడ్డు నిర్మాణం చేపడతామనీ చెప్పి కాలనీవాసులను శాంతింపజేశారు. ఉప సర్పంచ్ హామీతో కాలనీవాసులు ఆందోళన విరమించి వెళ్లిపోయారు.

'డిగ్రీ రెండవ సెమిస్టర్' ఫలితాలు విడుదల



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ వడ్డేపల్లి లోని పింగిలి మహిళా ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి), డిగ్రీ బిఏ, బీకాం, బీఎస్సీ రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు. బుధవారం ప్రిన్సిపల్ చంద్రమౌళి,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరీక్షా ఫలితాలను క్యూఆర్ కోడ్ సహాయంతో పింగిలి కళాశాలలో విడుదల చేశారు. పింగిలి కళాశాల ఉన్నత స్థాయికి రావాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ అన్నారు. పేద, మధ్యతరగతి ఆడపిల్లల అభివద్ధిలోకి రావడానికి పింగిలి కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ సకాలంలో విద్యార్థుల రిజల్ట్ అందించినందుకు కంట్రోలర్‌ను, అడిషనల్ కంట్రోలర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహాసిని డాక్టర్ పార్వతి డాక్టర్ కల్పన, డాక్టర్ రజిత కళాశాల అధ్యాపకురాళ్ళు ఎన్సిసి క్యాడేట్స్ సీనియర్ అండ్ ఆఫీసర్ అవంతి, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కాజీపేట

ఎరువులను ఎక్కువ ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కాజీపేట పరిది పలు ఫర్టిలైజర్ షాపులను బుధవారం జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ రవీంద్ర సింగ్, ఏడీఏ దామోదర్ రెడ్డి,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిగిస్టర్లను, స్టాక్ ఈ పాస్ మిషన్ తో సరిపోయిందా లేదా అని పరిశీలించామన్నారు. షాపు యజమానులు విత్తనాలను అధిక ధరలకు విక్రయించొద్దని, తప్పని సరిగా రైతులకు బిల్లులు ఇవ్వాలన్నారు.

జాతీయస్థాయి సైన్స్ సెమినార్‌కు ఏకశిల విద్యార్థిని



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్-2023లో పాల్గొన్న ఏకశిల విద్యార్థిని పి.హన్సిక ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సంపాదించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఏకశిలా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయురాలు హెచ్.మాధవి గైడ్ టీచరుగా వ్యవహరించిన మిల్లెట్స్ ఏ సూపర్ ఆర్ ఏ డైట్ ఫాడ్ (సిరి ధాన్యాలు సంపూర్ణ ఆహరమా లేదా ఆహార వ్యామోహమా) అనే అంశంపై ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరనలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడారు. ఏకశిలా విద్యా సంస్థల విద్యార్థులను అత్యుత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం వల్ల పలు పోటీలలో ఉన్నత విజయాలు అందుకుంటున్నారని తెలిపారు. విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో ఏకశిల విద్యాసంస్థలు కషి చేస్తాయన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 50కి పైగా విద్యార్థులు పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ గౌరు. సుజారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కే.డి.స్వర్ణరాజ్, గైడ్ టీచర్ మాధవి, ఉపాధ్యాయులు రాంప్రసాద్, జోసఫ్, సలావుద్దీన్, రసజ్ఞ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

గండ్ర దంపతులకు కృతజ్ఞతలు

నవతెలంగాణ - శాయంపేట

బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుర్రం అశోక్‌ను నియమించడంతో బుధవారం జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిని అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని సత్కరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా పనిచేస్తానని అశోక్ తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : డాక్టర్ విద్య శ్రీ

నవతెలంగాణ - శాయంపేట

గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతంగా ఉంటారని డాక్టర్ విద్య శ్రీ అన్నారు. మండలంలోని సాధోనిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసం వారోత్సవాలను పురస్కరించుకొని పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాణి, ఏఎన్ఎం రజిని, హెచ్ఎం మల్లికార్జున్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగపై పీడీ యాక్ట్..

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పిడియాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా కు చెందిన అంటగిరి రాజు అలియాస్ నాగరాజ్‌కు వరంగల్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వేణు బుధవారం చర్లపల్లి కారాగారంలో అందజేశారు. ఈ సందర్భంగా సీఐ వేణు మాట్లాడుతూ... పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు ఈ సంవత్సరం మార్చ్ మాసంలో తాళం వేసి వున్న ఇండ్లలో చోరీలకు పాల్పాడటంతో నిందితుడిని మడికొండ పోలీసులు గత నెల పదవ తేదీన అరెస్ట్ చేశారు. అతని నుంచి సుమారు రూ.7లక్షల విలువ గల 103 గ్రాముల బంగారు, 824 గ్రాముల వెండి ఆభరణాలు 19 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

ఫలించిన ఎమ్మెల్సీ కవిత పోరాటం..

నవతెలంగాణ-కాజీపేట

చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కవిత చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని తెలంగాణ జాగతి ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేస్తు గల్లీ నుండి ఢిల్లీ వరకు పట్టుదలతో ఎంతో మంది మద్దతు కూడగట్టి కవితక్క పోరాటం చేశారని అన్నారు. నేడు ఆ పోరాటానికి ఫలితంగా బిల్లు ఆమోదం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగతి ఉపాధ్యక్షులు పాకనాటి మంజులరావు, నాయిని సరస్వతి, రాధిక, మైముద, కుసుమ విజయ, పద్మ, రమా, వెంకటలక్ష్మి, దుప్పటి సీత, రాణి, అరుణ, సరిత, సరోజ, కష్ణవేణి, సునీత, రాధా, పద్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ, దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ - ఐనవోలు

మండలం నరసింహుల గూడెంలో బీఆర్ఎస్ ఐనవోలు మండల అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గృహ లక్ష్మీ, దళిత బంధు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత కుమారస్వామి, ఎంపీటీసీ సరిత శంకర్ రెడ్డి, గ్రామ ఇన్చార్జులు పొన్నాల రాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళికి సమగ్రశిక్ష ఉద్యోగుల పూజలు

నవతెలంగాణ- హన్మకొండ

తెలంగాణ విద్యాశాఖలోని హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు గత 23 రోజులనుండి హన్మకొండ ఏకశిల పార్క్ ధర్నా చౌక్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా బుధవారం శ్రీ భద్రకాళి అమ్మవారిని సందర్శించి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరమల్ల శశిధర్, మొగిలిచెర్ల శ్రీనివాస్, స్వాతి, కే శ్రీనివాస్ సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that **DULAM S/o. BIKSHAPATHI** aged about 43 years, Occupation: Pvt.Employee, R/o. H.No.LIG-58/7, Phase-4, KPHB Colony, Kukatpally, Hyderabad., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned DULAM RAJU S/o. BIKSHAPATHI, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House With Open Place bearing G.P H.No.2-14, Constructed in Sy.No.l, admeasuring 121 Sq.Yds, including Plinth area 450 Sft, Situated at Gopalapuram Village, Hanamkonda Mandal, Within the Grampanchayathi Board Gopalapuram, Warangal District., and bounded by:
NORTH : 60'-00" Wide Devannapet Road **SOUTH** : House of Teegala Shobhan **EAST** : Open Plot of Deshini Rajani **WEST** : 25'-00" Wide Road

R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of
SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple,
Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వావిలాల గ్రామ మాజీ సర్పంచ్ అనపర్తి ఉపేంద్రతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన నారబోయిన యాకయ్య, వసంత, సతీష్, వెంకన్న, ఉత్తేపు ఎల్లయ్య, అనపర్తి కరుణాకర్, సందీప్, మైసయ్య లకు మంత్రి ఎర్రబెల్లి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కుమ్మర సంఘం నాయకులు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడిగూడెం గ్రామ కుమ్మర సంఘం నాయకులు బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిశారు. ఈ సందర్భంగా వారి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మరో నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన వెంటనే స్పందించి మంత్రి నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మొలుగూరి రమేష్, మండలం ప్రధాన కార్యదర్శి చింత రవి, అ సంఘం నాయకులు లింగాల హరిశ్, యాదగిరి, కొండయ్య అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యస్థాపనే సర్వాయి పాపన్న ఆశయం

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

బహుజన బందూకు సర్వాయి పాపన్నఅని, బహుజన రాజ్యస్థాపనే సర్వాయి పాపన్న ఆశయమని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని నవాబుపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ ఉత్సవ కమిటీ, గౌడ సంఘం-నవాబుపేట ఆధ్వర్యంలో తొలి బహుజన మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ తొలిమాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.స్థానిక సర్పంచ్ బుడిది జయ-రాజేశ్వర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ క్రీ.శ.1650 సంవత్సరంలో గౌడ కులంలో జన్మించి, సర్వాయి పాపాపన్న కులవృత్తి చేసుకుంటూనే తల్లిదండ్రులకు వ్యవసాయంలో సహకరిస్తూ ఆనాడు మొఘల్ సామ్రాజ్యంలో ఉన్న సైనికులు, రజాకారులు, భూస్వాములు జాగీర్దారులు బలవంతంగా పన్నులు వసూలు చేయడం ఆయన కల్లుగీత కార్మికునిగా ఉన్నప్పుడు కల్లు తాగి సైనికులు డబ్బులు అడిగితే కొట్టే దౌర్జన్యాన్ని సహించలేక బహుజన నాయకుడిగా ఒక గౌడ కులంలో పుట్టి చదువు లేకున్నా మరి ఒక మిలిటెంట్ సైన్యాన్ని తయారు చేసుకొని తనను తాను రాజుగా ప్రకటించుకుని 12 మంది తోటి ముందు మొదలుపెట్టి 12000 సైన్యాన్ని సమకూర్చుకొని కొడితే గోల్కొండనే కొట్టాలి అని ఆయన దాదాపు వరంగల్ కాకతీయ కోటతో మొదలుకొని దాదాపు మధ్యలో ఇరవై ఒక్క కోటాలను నిర్మించి చివరికి గోల్కొండ కోట మీద జెండా పాతిన వీరుడు మరి సర్దార్ పాపన్న 1650 లో పుట్టి అదేవిధంగా మన ఖిలాషాపూర్‌లో మరి ఆయన రాజధాని స్థాపించి ఐదు సంవత్సరాలు దాదాపు కోట నిర్మాణం జరిగింది. దానికంటే ఐదు సంవత్సరాల ముందు తాటికొండలో దర్బార్, రక్షణ కోసం గుట్టమీద మరి రక్షణ కేంద్రంగా కార్యక్రమాలు ఎప్పుడు కూడా బడుగు బలహీన వర్గాల కోసం బీదవాళ్ళ కోసం ఆయన పాటుపడ్డాడు కానీ ఆయన బహుజన నాయకుడు కాబట్టే దాదాపు 350 సంవత్సరాలు ఆయన జీవితం మరుగున పడిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసి సిద్దులు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, శ్రీవారి, విష్ణు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, గౌడ సంఘం నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

జాబ్ మేళాలో14 వేల మందికి ఉపాధి అవకాశాలు : మంత్రి దయాకర్ రావు





నవతెలంగాణ-పాలకుర్తి

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో డీఆర్డీఏ, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సంయుక్తం గా నిర్వహించిన మెగాజాబ్ మేళా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి నిరుద్యోగ యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువ తీ, యువకులకు ఉపాది కల్పించాలని మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో 80 కంపెనీల ద్వారా 14 వేల 205 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించను న్నారని తెలిపారు. ఇప్పటికే ఇక్కడికిక్కడే కొందరికి ఉద్యోగావకాశాలు కల్పించారని. జాబ్ మేళాకు హాజరైన యువతకు కాల్ లెటర్స్ పంపిస్తారని తెలిపారు. కంపెనీలలో ఎంపిక అయిన ఉద్యోగులు 12వేల నుండి 40 వేల రూపాయల వరకు వేతనాలు ఉంటాయని అన్నారు. ఈ జాబ్ మేళాలో డిఆర్డిఓ రామ్ రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ తహసిల్దార్ తీరందాస్ వెంకటేషం, ఏపీఎంలు నరేందర్, రమణాచారి, ఆర్ఐ రాకేష్ లతోపాటు అధికారులు, కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలంలోని ఇండియన్ బ్యాంక్ పరిధిలోని 7 గ్రామాల రైతులు అధైర్యపడొద్దని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హామీఇచ్చారు. బుధవారం చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ పరిధిలోని 7 గ్రామాల రైతులకు రుణమాఫీలో జాప్యం జరిగిందని, బ్యాంకు అధికారులను సంప్రదిస్తే, నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో తమ వద్దకు వచ్చామని మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ రైతులు కడియంతో వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, తప్పకుండా అర్హులైన ప్రతీ రైతుకి రుణమాఫి డబ్బులు వస్తాయని, ఆందోళన అవసరం లేదని స్పష్టత ఇచ్చారు. కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే, సమస్య పరిష్కరిసానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిపల్లి గ్రామ మాజి సర్పంచ్ కొయ్యడ రామదాసు గౌడ్,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు ఉడుత వెంకటనారాయణ, గొంగిడి కృష్ణమూర్తి, కేశిరెడ్డి కర్ణాకర్ రెడ్డి,మాలోతు రాజు, పల్లపు ఐలయ్య, పల్లపు శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, కోల ప్రదీప్,మోతె ఉపేందర్, చెట్టబోయిన కనుకరాజు, టేకులపల్లి కొమురయ్య, బైరి సత్తయ్య, పల్లపు తిరుపతి, బొల్లు బిక్షపతి, బత్తిని సాంబరాజు, చెట్టబోయిన నాగరాజు, రొడ్డ యాదగిరి, పల్లపు కనుకరాజు, చెట్టబోయిన శంకర్, గౌలికర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సహకార సొసైటీ అధ్యక్షుడిగా ఉడుత రవీందర్ యాదవ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలంలోని కృష్ణాజి గూడెం గ్రామ యాదవ సహకార సొసైటీ అధ్యక్షుడిగా ఉడుత రవీందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి శంకర్ నాయక్ ధ్రువీకరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో మొత్తం272 మంది సొసైటీ సభ్యులు ఉండగా, బ్యాలెట్ నమూనా పద్ధతిలో ఎన్నికల జరిగాయని తెలిపారు. అదే గ్రామానికి చెందిన జక్కుల రాజయ్యతో పాటుగా ఎంపీటీసీ సాదం నర్సింహులు ఇరువైపులా ఏడు డైరెక్టర్లు బరిలోకి దించారు. కాగా జక్కుల రాజయ్య ప్యానెల్ డైరెక్టర్లు 7గురు గెలుపొందారు. దీంతో ఉడుత రవీందర్ యాదవ్‌ను సొసైటీ అధ్యక్షుడుగా, ఉపాధ్యక్షులుగా కరకంటి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో గొల్ల కురుమల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానని, ఈ పదవీ మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలో గత వారం అకాలంగా మరణించిన లింగాల కొండయ్య కుటుంబాన్ని,అలాగే అనారోగ్యంతో మరణించిన బొందుగుల రాములు కుటుంబాన్ని పరామర్శించి,ఆ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణమూర్తి గౌడ్నో మనో ధైర్యాన్ని నింపి,వారికి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య,రెడ్డి రాజుల రమేష్, యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి,గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు తోటకూరి సందీప్, చింత మల్లయ్య, చింత ఎల్లయ్య, ఆకుల సంతోష్, గున్నాల సోమన్న, చింతా శ్రీకాంత్, బేతి శ్రీకాంత్, నీరటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

14వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-దేవరుప్పుల



సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంకు 14 రోజులకు చేరుకుంది. తమ డిమాండ్లను నెరవేర్చే అంతవరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మొండివైఖరి విడనాడి సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాకీ వెంకటేశ్వర్లు జ్ఞానానందం, వెంకన్న, సమ్మయ్య,సుమలత,శ్రీనివాస్, నరేష్, రాధిక, రామ్ గోపాల్, శివకుమార్ కరుణాకర్‌రెడ్డి, తాడోజు రమేష్ పాల్గొన్నారు.

పాడేమోసిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని ఏడు నూతల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కుదురుపాక రాములు నరసింగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నూనె ముందల సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందగా బుధవారం ఆ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, నాయకులు రాజిరెడ్డి, స్థానిక సర్పంచులు దండంపల్లి శ్రీలత సోమయ్య పద్మ బ్రహ్మచారి పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం నిర్వహించాలి

మండల వ్యాప్తంగా పెట్రోల్ పంపుల ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ పాలకుర్తి



ఫిల్లింగ్ స్టేషన్లు (పెట్రోల్ బంకులు) నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ పంపులు నిర్వహించాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని డిఎస్ఓ ఎం.రోజారాణి హెచ్చరించారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వివిధ పెట్రోల్ పంపులలో రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ వి.అనిల్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌ల సూచనల మేరకు జాయింట్ టీం కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్ఓ ఎం.రోజారాణి, మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం (ఫిల్లింగ్ స్టేషన్) పెట్రోల్ పంపులలో త్రాగునీరు, టాయిలెట్స్, ఫైర్ సేఫ్టీ, సేల్స్ తదితర అంశాలపై వారు సాయినాథ్ సర్వీసింగ్ స్టేషన్, శ్రీ ఆనంద సర్వీస్ స్టేషన్, శ్రీనివాస్ సర్వీసింగ్ స్టేషన్, జ్యోతి సర్వీసింగ్ స్టేషన్, సోమేశ్వర సర్వీసింగ్ స్టేషన్ పాలకుర్తి, శ్రీలత ఫిల్లింగ్ స్టేషన్ చెన్నూరు, ఫిల్లింగ్ స్టేషన్‌లలో జాయింట్ టీం కమిటీ సభ్యులతో కలిసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. కల్తీలేని పెట్రోల్, డీజిల్‌లను మాత్రమే విక్రయించాలన్నారు.పెట్రోల్ పంపులలో ఐదు లీటర్ల ప్రామాణిక కొలత పాత్ర ద్వారా పెట్రోలు డీజిల్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో జాయింట్ టీం కమిటీ సభ్యులు లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాస్, ఐఓసి సేల్స్ అధికారి పృధ్వీరాజ్, సంబంధిత డిప్యూటీ తహసీల్దార్‌లు శ్రీనివాస్, గుగులోతు దేవా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి మాదిగిల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఎస్సి వర్గీకరణ అత్యవసర పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ కర్రే శ్రీనువాస్ ఆధ్వర్యంలో 6 వ రోజుకు చేరుకుంది. బుధవారం ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ జిల్లా కార్యదర్శి ఆల్వాల రాజుమాదిగ, జిల్లానాయకులు ఆల్వాల నర్సింగ్ రావు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మీద పైసా భారం పడదని, అదనంగా రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం కూడా లేదన్నారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మొదటి బిల్లుగా ఎస్సీ వర్గీకరణను ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అందరూ ఉన్నప్పటికీ కేవలం బిజెపి చిత్తశుద్ధి చూపకపోవడంవల్లే ఆలస్యం అవుతుందన్నారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశ వ్యాప్తంగా బిజెపి రాజకీయంగా భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్ల అంజయ్య, పాకాల కుమారస్వామి, గంధ శ్రీపతి, ప్రశాంత్, మల్ల జంపయ్య, చెప్యాల బాలమల్లు, సిద్దయ్య, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిల్లు ప్రవేశ పెట్టకపోతే బీజేపీతో యుద్ధమే..

జనగామ జిల్లా ఇన్చార్జి మడి పెళ్లి శ్యామ్ మాదిగ

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ లింగాలఘనపూర్ మండల కేంద్రంలోని నెల్లుట్ల గ్రామంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శనకు ఎంఎస్‌పీ మండల ఇన్చార్జి నర్సింగా రవి మాదిగ ఆధ్వర్యంలో జరగా నిరసన ప్రదర్శన ధర్నాకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన శ్యామ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వెంటనే పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే బిజెపికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు సందెన రవీందర్ మాదిగ, నల్ల లాజర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గండి సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింగ యాదగిరి మాదిగ, జీడికల్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంపల్లి నాగార్జున మాదిగ, గంపల ఎల్లయ్య మాదిగ, నల్ల ఉపేందర్ మాదిగ, లంబాడి మచ్చగిరి మాదిగ, మరిమాముల స్వామి మాదిగ, మిట్టపల్లి పరశురాములు మాదిగ, బర్లా పెద్ద మైసయ్య మాదిగ, గొంగల్లా వెంకటయ్య మాదిగ, షాగా ప్రభాకర్ మాదిగ, నర్సింగ రమేష్ మాదిగ, నల్ల సుధాకర్ మాదిగ, మిడతపల్లి నరసయ్య మాదిగ, నల్ల రాజు మాదిగ, నరసింగ కిరణ్ మాదిగ, బొజ్జం లక్ష్మణ్ మాదిగ, నల్ల అబ్బ సాయిల్ మాదిగ, బర్ల కుమార్ బర్ల బిక్షపతి మాదిగ, ఎర్ర లక్ష్మయ్య మాదిగ, పల్నాటి కుమార్ మాదిగ, చెరుపెల్లి నరేష్ మాదిగ, నల్ల రాజు మాదిగ, నల్ల రాజు మాదిగ, నల్ల రమేష్ మాదిగ, నర్సింగ శ్రీ ధర్ మాదిగ, నరసింగ నారాయణ మాదిగ, రమేష్ తదతరులు పాల్గొన్నారు.

బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టకపోతే యుద్ధమే...

నర్మెట్ట : ప్రస్తుత జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాలలో వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నర్మెట్ట మండల కేంద్రం లోని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెస్‌పి మండల ఇన్చార్జి కంతి చరణ్ మాదిగ ఆధ్వర్యంలోనిర్వహించగా ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ నర్మెట మండల ఇన్చార్జి గువ్వల రవి మాదిగ హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వెంటనే పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని, లేని పక్షంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జనగామ మండల ఇంచార్జ్ గద్దల కిషోర్ మాదిగ, జాతీయ నాయకులు చుంచు రాజు మాదిగ, ఎమ్మా ర్పీఎస్ ఎంఎస్పి బచ్చన్నపేట మండల ఇన్చార్జి కొంపెల్లిఅంబేద్కర్ మాదిగ, తరిగొప్పుల మండల ఇన్చార్జి చాడా ఏలియామాదిగ, ఏనుగుల రాజు, పండ్ల బాలకృష్ణ, పులి సురేష్, కొలేపాక రజనీకాంత్, పిన్నింటి రవీందర్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన సీతారాంపురం గ్రామ మిత్ర యూత్

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బీజేపీ యువజన నాయకులు, మిత్ర యూత్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం వారు గులాబీ కండువాలు కప్పుకున్నారు. వారిని బీఆర్ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు. చేరిన వారిలో జి.శ్రీనివాస్, డి.అఖిల్, జి.రాకెష్, సిహెచ్ అఖిల్, జి.శ్రీకాంత్, ఎ.శ్రీకాంత్, వి.విజయ్, ఏ.నవీన్, జి.ప్రదీప్, ఏ.ప్రదీప్, ఏ.సందీప్, జి.నవీన్ తదితరులు ఉన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై తాము ఈ పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాఅధ్యక్షుడు బస్వ మల్లేష్, గ్రామ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, గ్రామ అధ్యక్షుడు బస్వ వెంకటేష్, మండల నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కోతి ప్రవీణ్, యాకూబ్ పాషా, విరన్న, అంజయ్య, కొత్త జలంధర్ రెడ్డి, మండల పార్టీ యూత్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం గుమ్మడవెల్లి గ్రామంలో అముడాల ఎల్లయ్య అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించడం జరిగింది. ఆయన భౌతికాయానికి బీఎస్పీ నాయకులు పూలమాలలు వేసి బుధవారం నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గువ్వల భిక్షపతి, ఉపాధ్యక్షులు ప్యాట రాజు, ప్రధాన కార్యదర్శి పాలమాకుల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు బైరపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్‌కి ఘనంగా స్వాగతం

నవతెలంగాణ-లింగాలఘనపురం

విద్యాశాఖలో శాఖపరమైన ట్రాన్స్ఫర్, హెచ్ఎ గా పదోన్నతి పొందిన మల్లీ మన హై స్కూల్‌కు హెచ్ఎం రావడం మనకు గర్వకారణం. మల్లికార్జున్‌ని బుధవారం సాధరంగా ఆహ్వానిస్తూ పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక బందం పూలబుకే శాలువాతో సన్మానిస్తూ ఘన స్వాగతం పలికారు. మల్లికార్జున 1990 సెప్టెంబర్‌లో లింగాలగణపురం హై స్కూల్‌లో సైన్స్ టీచర్‌గా ఉద్యోగంలో చేరారు.

దొరల ఆధిపత్య పార్టీలను అంతం చేస్తాం

బిఎస్పీ మహిళ జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలో దొరల ఆధిపత్య పార్టీలను అంతం చేసి బహుజనులకు రాజ్యాధికారం తెస్తామని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా మహిళ కన్వీనర్ గుగులోత్ పార్వతి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం తర, తరాలుగా దొరలు, వారి బినామీ పాలకులే పరిపాలనలో ఉంటున్నారని అధికారంలో పార్టీలు మారుతున్నాయే తప్ప దొరలు, దొరల బినామీ పాలకులు మారడంలేదని వారి అధిపత్యంలో బహుజనులు ఏలాంటి అభివృద్ధి నోచుకోకుండా తీవ్ర వివక్షకు గురయ్యారని ఇక గడీల పాలనను బీఎస్పీ ఆధ్వర్యంలో భూస్థాపితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్‌లు తేజావత్ అభినాయక్, విజయ్ కాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు, జిల్లా ఇసి మెంబర్ ఎడ్ల శ్రీను, బిఎస్పీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి ఏడెల్లి అఖిల్ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు భాషిపంగు మహేందర్,మరిపెడ మండల అధ్యక్ష,కార్యదర్శులు జినక కృష్ణమూర్తి, గుగులోత్ బాసునాయక్,నాయకులు కోర్ని సురేష్, జినక వీరయ్య పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుల హల్చల్

బ్లేడుతో యువకుల పై దాడి

నవతెలంగాణ-బయ్యారం



మద్యం మత్తులో యువకుల పై బ్లేడుతో దాడి చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో ఓ బడ్డీ కొట్టు దగ్గర మద్యం మత్తులో యువకుల మధ్యన ఘర్షణ జరిగి వినయ్ తేజ అనే యువకులు బీరువెల్లి హేమంత్ రెడ్డి, అంకం గణేష్ పై బ్లేడుతో దాడి చేసి గాయపరిచారని తెలిపారు. గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ను కలిసిన యూత్ సభ్యులు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కాచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కిష్టాపురం గ్రామ యూత్ సభ్యులు బుధవారం ఇల్లందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరిసింగ్ నాయక్‌ను కలిసి పలు అంశాల పై మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు హరిప్రియ హరిసింగ్ నాయక్ వారికి ఎల్లవేళలా యూత్ తరుపున అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబరు పరిశిక రాజు, ఇర్పా శ్రీధర్, చిలుముల మనోహర్, ఇర్పా ప్రకాష్, చిలుముల ఏసుమని, ఇర్పా రాజేంద్రప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పొందిన లబ్దిదారులే మళ్లీ బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపిస్తారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాజమాన్ సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్ ఆధ్వర్యంలో తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వద్దులకు కనీసం పింఛన్ ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ద్వంద వైఖరి అవలంభిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఆ రెండు పార్టీలకు ప్రజలే గుణపాఠం చెప్పాలన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుగులోత్ గణేష్, గుగులోత్ యాకన్న, భూక్యా బాలకష్ణ, గుగులోత్ సుధాకర్, గుగులోత్ నరేశ్, గుగులోత్ సుమన్, జాటోత్ సుమన్, గుగులోత్ రాజ్‌కుమార్, జాటోత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బోధనా పరికరాల వితరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని గుమ్మడూరులో మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో ఎన్నారై డాక్టర్ గోరంట్ల వాసు బాబు ఉచితంగా పంపిణీ చేసిన బోధన అభ్యసన పరికరాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. బుధవారం పాఠశాల ఆవరణలో పరికరాలను పిల్లలకు అందజేశా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎండి ఫరీద్, కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్, దండబోయిన వెంకన్న ప్రధానో పాధ్యాయులు హాలియా నాయక్, మంగళపల్లి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మీట్యాతండా గ్రామపంచాయతీ మర్రికుంట తండాలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని బుధవారం సర్పంచ్ బానోత్ నరేష్, గుగులోతు రవి నాయక్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ బానోత్ నరేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆశీస్సులతో మర్రికుంట తండాకు సీసీ రోడ్డు వేయడం జరిగిందని, గత పాలకులు ప్రభుత్వాలు మా గిరిజన సంక్షేమ అభివృద్ధి గురించి ఆలోచించలేదని, సీఎం కేసీఆర్ తెలంగాణలో మా గిరిజన బిడ్డల గురించి నూతన గ్రామపంచాయతీ చేసి తండాలను అభివృద్ధి ధ్యేయంగా మలుపు తిప్పారని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ కెసిఆర్‌ని భానోత్ శంకర్ నాయక్‌ను మూడవసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని, మంత్రిగా చూడాలని గిరిజనుల ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ రవి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంచాయతీ కార్యదర్శి లలిత, బానోత్ కిషన్, గుగులోతు శ్రీను, బానోత్ భల్లు,బానోత్ రమేష్,ధన్ సింగ్, హేమ, అఖిల్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన రాపోలు యాకయ్య (82) ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, ముద్దసాని రవి, రాపోలు సత్తయ్య , రాపోలు శ్రీనివాస్, దుండే యాకయ్య, రాము, సాంబయ్య, శంబయ్య, చిలుక దేవేంద్ర పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన కొండ్ర సారయ్య (40) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై జగదీష్ కథనం మేరకు సారయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నేను బ్రతకను ఆత్మహత్య చేసుకుంటానని మదనపడుతూ ఉండేవాడని తెలిపారు. బుధవారం పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి పెద్ద చెరువు దగ్గర తుమ్మ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య కొండ్ర దుర్గమ్మ తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
4
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

ఆరోగ్య మేళాను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర పల్లె దవాఖాన వైద్యాధికారి మహిపాల్

నవతెలంగాణ-పెద్దవంగర

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఆరోగ్య మేళాను సద్వినియోగం చేసుకోవాలని పెద్దవంగర పల్లె దవాఖాన వైద్యాధికారి మహిపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో పరిసరాల పరిశుభ్రత, అసంక్రమిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకొని, వైద్యుల సూచనలు విధిగా పాటించాలన్నారు. ఐడీ కార్డు పొందిన వారు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులలో అయుష్మాన్ భారత్ కింద సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని చెప్పారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రావుల హరిత, ఆశా వర్కర్లు కవిత, సునిత, మంజుల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు రాజీవ్ గాంధీ చిరకాల వాంఛ

ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఆమోదించే మహిళల బిల్లు రాజీవ్ గాంధీ చిరకాల వాంఛ అని ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్, టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. బుధవారం బెల్లయ్య నాయక్ క్యాంపు కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు జన్నారెడ్డి పద్మజ అధ్యక్షతన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బెల్లయ్య నాయక్ జిన్నారెడ్డి పద్మజ మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వంలోనే మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదింప చేశారు. తర్వాత లోక్‌సభలో కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా ఆమోదం పొందలేక పోయిందని, నేడు అదే బిల్లు లోక్‌సభకు రావడంతో కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుతో మహిళా బిల్లుకు ఆమోదింప చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో టీపీసీసీ ఎస్‌టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న సీతారాములు, మహబూబాబాద్ పట్టణ ఎస్టీసెల్ అధ్యక్షులు శంకర్ నాయక్,భూక్య అశోక్, గాడిపెల్లి సునీల్, గుగులోతు శీను మహిళలు, రాధా, కాంతి పాల్గొన్నారు.



ఆడపడుచులు రోడ్డు ఎక్కి ఆర్తనాదాలు చేస్తున్నా పట్టించుకోరా..?

నవతెలంగాణ-గార్ల

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని, తమ హక్కులను కాపాడాలని ఆడపడుచులు గత పది రోజులుగా రోడ్డుపై కొచ్చి సమ్మె చేస్తూ అర్థనాదాలు చేస్తున్న సీఎం కేసీఆర్ పట్టించుకోవడంలేదని ఐద్వా జిల్లా నాయకురాలు అలవాల సత్యవతి ఆవేదన వెలిబుచ్చారు. తెలంగాణ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తమ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో సమ్మెకు బుధవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎన్నో సంక్షేమ పథకాలలో భాగస్వామ్యులు అవుతున్న అంగన్‌వాడీలకు పనికి తగిన వేతనాలు ఇవ్వకపోవడం వలన కుటుంబాల పోషణ భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఐద్వా అధ్వర్యంలో సమ్మెను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందించారు.అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు ప్రజానాట్యమండలి మండల అధ్యక్షుడు అలవాల రామకృష్ణ సంఘీభావం తెపారు. అనంతరం పిఎన్‌యం ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు అల్పాహారం అందించి దాతృత్వం చాటుకున్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఐద్వా నాయకులు తాళ్లపల్లి రమాదేవి, ఎస్ ఉమా, కె.సుజాత తదితరులు ఉన్నారు. సమ్మెలో పాల్గొన్న వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, అంగన్ వాడీ యూనియన్ జిల్లా,మండల నాయకులు నీలా దేవి, టి.పద్మ, కె.వసంత, పి.సుజాత, బి.కృష్ణ కుమారి, శ్రీ లక్ష్మి, విక్టోరియా, ఎమ్మాల్య తదితరులు ఉన్నారు.

రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మారుమూల ప్రాంతమైన పినిరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో ఆపదలో ఉన్న రోగులకు ఉచితంగా రక్తదానం చేస్తుండటం అభినందనీయం అని గణేష్ యువ సేన సభ్యులు విశాల్, కట్టా రమేష్,దాత కలకోట వెంకటేశ్వరరావులు అన్నారు. పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో ఉచిత రక్తదాన సేవలు చేస్తున్నందుకు గాను స్థానిక వర్తక సంఘం భవనంలో గణేష్ యువ సేన అధ్వర్యంలో 21వ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి, పూల మాలలు, మెమోంటోలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన అభినందన సభలో వారు మాట్లాడుతూ కరోనా సమయంలో రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, బెంగుళూరు వంటి రాష్ట్రాలలో సైతం ఎంతో మందికి ఉచితంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటంలో తమవంతు కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ రక్తదాన సేవలు మరింతగా విస్తరించి ఎంతో మందికి రక్తం అందించాలని అందుకు తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు.అనంతరం క్లబ్ కన్వీనర్ సిహెచ్ కొండల్ రావు మా ట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో గత మూడున్నర సంవత్సరాలలో ఇప్పటి వరకు 495 మందికి ఉచితంగా రక్తదానం చేయడం జరిగిందని అందుకు అన్ని జిల్లాలో ఉన్న క్లబ్ సభ్యుల సహకారంతో మరింతగా సేవలను అందిస్తామని గ జేష్ యువ సేన సభ్యులు, యువతి, యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, గణేష్ యువ సే న సభ్యులు, పురప్రముఖులు తదితరులు ఉన్నారు.

దయాకర్ రావు గెలుపు కోసం కృషి చేయాలి

మోత్య తండా సర్పంచ్ ధరావత్ భీమా నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని మోత్య తండా సర్పంచ్ ధరావత్ బీమా నాయక్ అన్నారు. బుధవారం తండాలో రంగవల్లి కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ముగ్గులు వేసి తమ నైపుణ్యం చాటుకున్నారు. అనంతరం 'ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఉచితంగాలంచ్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లితోనే పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో దయాకర్ రావు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, కారోబర్ ధరావత్ దేవా నాయక్, ధరావత్ మంజుల, ధరావత్ పార్వతి, ధరావత్ నీల, బానోత్ దివ్య శారద పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'శర్మ' పరామర్శ

మండల పరిధిలోని రామచంద్రు తండాకు చెందిన పానుగోత్ భాషా అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ మృతుడి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. ఆయన వెంట నిమ్మల శ్రీనివాస్, జాటోత్ హేమాని నాయక్, జాటోత్ దస్రు నాయక్, జాటోత్ గలియా నాయక్, మంగీలాల్ నాయక్, సక్రు నాయక్, సోమని నాయక్, జుమ్మి తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : మంత్రి ఎర్రబెల్లి

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బచ్చు లచ్చయ్య ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబాన్ని మంత్రి ఎర్రబెల్లి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని పేర్కొన్నారు. మంత్రి వెంట గ్రామ సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు న్యాయం చేయాలి

బ్రాహ్మణ కొత్తపెల్లి బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో నిరుపేదలకు గృహలక్ష్మి పథకంను వర్తింపచేయాలని వీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు పెరుమాండ్ల శంకర్ బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి పెరుమాండ్ల శ్రీధర్ గ్రామ సొసైటీ అధ్యక్షుడు పిట్టల యాకన్న మైనార్టీ నాయకుడు ఎస్‌కే యాకూబ్ భాష మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ల చిన్న ప్రభాకర్ కోరినట్లు తెలిపారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో బుధవారం నిరుపేదలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో గతంలో నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులకి ఓటు వేశామని అయినప్పటికీ ఇప్పటివరకు మా నిరుపేద కుటుంబ సభ్యులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. మాకు వర్షాలు పడిన ఎండలు బాగా కొట్టిన ఇబ్బందిగా ఉందని మేము పూరి గుడిసెలోనే గత కొన్ని నెలల నుండి భార్య పిల్లలతో నివసిస్తున్నామన్నారు. ఇన్నేళ్ల నుండి ఇబ్బంది పడుతున్నా మమ్ములను మా పార్టీ నాయకులు మాకు న్యాయం చేయడం లేదని గృహలక్ష్మి పథకాన్ని పారదర్శంగా నిరుపేదలకు వర్తించే విధంగా జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మా పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు తమ అనుచరులకు ఆర్థికంగా ఉన్న వారికి ఇల్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో పిట్టల వీరయ్య, దాసరి యమున, రాయపూరపు సుబద్ర, పిట్టల కవిత, కొట్టం వెంకన్న, జెల్ల వీరేంకులు, పిడుగు నర్సయ్య, పిడుగు ఉపేందర్, పొట్టకార్ల యాకయ్య, కొమురయ్య, జెల్ల ఉపేందర్, తాళ్ల యాకకన్నా, తాళ్ల ప్రభాకర్, మోత్కూరి నాగరాజ్, కొండపర్తి సత్య నారాయణ, తాళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పదవ రోజుకు అంగన్వాడీల సమ్మె

















నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె బుధవారం నాటికి పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరిపి అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెపై ఐసిడిఎస్ అధికారులు తీవ్రమైన ఒత్తిడి వేధింపులకు సిబ్బందిపై పాల్పడుతున్నారని, సెంటర్లో తాళాలు పగలగొట్టి దొంగల్లాగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఐసిడిఎస్ సిబ్బంది వేధింపులకు పాల్పడి అంగన్వాడిలా మానసిక ధైర్యాన్ని దెబ్బతీసినచో ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు స్నేహ, బిందు, ఎల్లారీశ్వరి, మంగా, మల్లికాంబ, ఆండాలు, రమ, లలిత మొదలగు వారు పాల్గొన్నారు.

నరసింహులపేట : అంగన్వాడీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గత 10రోజుల నుండి అంగన్వాడీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఎం పార్టీ నాయకులు పాల్గొని సమ్మెకు తమ సంఘీభావం, సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, స్కీం కార్మికులు, గ్రామ పంచాయతీ తదితర శాఖల్లో పనిచేసే వివిధ రకాల కార్మికులను సీపీఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో అంగన్వాడి టీచర్స్, ఆయాలు నిర్వహిస్తున్న ధర్నా శిబిరాన్ని బుధవారం టీఎంటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు వడ్లూరి వేణుగోపాల్ సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ ధర్నాకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజయ్యారు. అనంతరం స్థానిక మండల కేంద్రంలో వినాయక గణపతి మండపం వేదికలో అంగన్వాడి ఉద్యోగులు, ఆయాలు విగ్నేషునికి వినతి పత్రం అందజేశారు. అర్చకులు కూడా సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు జినకల వెంకటరామనరసయ్య, కోట శేఖర్, బిక్షం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : అంగనవాడి ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ వెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం పదవరోజు సమ్మెలో భాగంగా మరిపెడ మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్స్ అండ్ అల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గాంధీ బొమ్మకు వినతి పత్రాన్ని అందజేసి ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడీల కేసులు పెడతాం జైల్లో పెడతాం అంటూ ఆందోళన చేస్తున్న అంగన్వాడి కేంద్రాలపై దాడులు చేసి తాళాలు పగలగొట్టడం సరైన పద్ధతి కాదని ఆమె అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ, ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలు జ్యోతి, కవిత, నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమ, తాళ్ల ఉకల్ సెక్టార్ లీడర్ రమ, స్వర్ణ, మరిపెడ సెక్టార్ నాయకురాలు కళమ్మ, పుష్ప, తదితరులు ఉన్నారు.

తొర్రూరు : డివిజన్ కేంద్రంలో గత 10 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి బుధవారం సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరంలో కూర్చుని అంగన్వాడీల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చారు.

గూడూరు : అంగన్వాడిల సమ్మె బుధవారం నాటికి పదవ రోజుకు చేరింది. శిబిరాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు జోగరణధీర్, కొట్టం అచ్చన్న, గజ్జి లింగన్న, వాసం భద్రయ్య పాల్గొన్నారు.

కురవి : అంగన్వాడీల నిరవదిక సమ్మె బుధవారంకు పదో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని దీక్షను ప్రారంభించి మాట్లాడారు.అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఈ సమ్మెలో గుగులోత్ సరోజ, తారా, కవిత, మహాలక్ష్మి, శారద, భద్రమ్మ, సరిత, సుగుణ పాల్గొన్నారు.

నెల్లికుదురు : అంగన్వాడీ టీచర్ ఆయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్ ఆయాల కళ్లకు గంతలు కట్టుకొని ఒంటికాలు పై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల మాధవి,చిర్ర లక్ష్మీనరసమ్మ, ఎల్లమ్మ, సరస్వతి, పద్మ, వెంకటలక్ష్మి, జ్యోతి, రాజ్యలక్ష్మి, పద్మ, సక్కుబాయి, వెంకటలక్ష్మి, వీరలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దవంగర : అంగన్వాడీఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులుమంజుల, ఝాన్సీ, రేణుక, అంబిక, మమత, యాదమ్మ, యాకలక్ష్మీ, ఎల్లమ్మ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

ప్రభుత్వ ఆసుపత్రి ,ఆశ్రమ పాఠశాలలు తనిఖీలు

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండలంలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించి బాలికల, బాలుర ఆశ్రమ హైస్కూల్స్, వసతి గృహాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థల పరిశీలన, కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ హైస్కూల్‌ను సందర్శించి పరిశుభ్రత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇటువంటి పరిస్థితులు ఉంటే రోగాలు ఎందుకు రావని ప్రశ్నించారు. నిధులు సక్రమ మార్గంలో వినియోగించడం లేదని క్షేత్ర స్థాయి తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భోజన వసతి సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. సక్రమంగా నమోదులు లేకపోవడంతో అధికారులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కేటాయించిన 8.20 ఎకరాలను సందర్శించి పరిశీలించారు.అనంతరం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ హైస్కూల్ వసతి గృహాన్ని సందర్శించారు. 10 లక్షలతో చేపట్టిన పనులను పర్యవేక్షించారు. నిధులు సక్రమంగా వినియోగించాలని తెలిపారు. కమ్యూనిటి హాస్పిటల్‌ను సందర్శించారు. రోగులకు కల్పించాల్సిన వసతుల కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీరును మార్చుకోకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గర్భిణలకు న్యూట్రీషియన్ కిట్లను అందజేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట రాములు, తహశీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీఓ రోజారాణి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఖాసీం, సహాయ గిరిజన సంక్షేమ అధికారి సత్యవతి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్, వివిధ శాఖల అధికారులు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సర్పంచ్ వినతి

పర్యటనలో భాగంగా గూడూర్ సర్పంచ్ నునావత్ రమేష్ గ్రామపంచాయతీలో పలు సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందజేశారు. కోమురం భీనగర్ రోడ్డు మరమ్మత్తులు, మినీ క్రీడా మైదానం, అంగడి స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్పందించినట్లు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు బాగుపడితేనే దేశం, రాష్ట్రం, కుటుంబం, సమాజం బాగుపడుతుందని ఈ క్రమంలోనే పైలట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గంలో ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళందరికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని, ఎర్రబెల్లి ట్రస్టు, మరికొందరి సహకారంతో మిగతావాళ్ళందరికీ శిక్షణ ఇప్పిస్తున్నామని, మహిళలు సైనికుల్లా తయారు అవ్వాలని, మీకు సాయంగా నిలిచిన కెసిఆర్‌కు, నాకు మీరంతా అండగా నిలవాలని అంటూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మహిళలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎల్ట్వైఆర్ గార్డెన్లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండలాల మహిళలకు సర్టిఫికేట్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి, మహిళలనుద్దేశించి మాట్లాడారు. 5 కోట్ల 10 లక్షల రూపాయలతో పాలకుర్తిలో ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు, 10 వేల మందికి శిక్షణ ఇవ్వటం నా లక్ష్యం అని, మొదటి విడతగా 3వేల మందికి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ పూర్తిచేసుకున్న వారికి కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్నాను అని మంత్రి వివరించారు. అందరికీ శిక్షణ ఇచ్చే బాధ్యత నాదని, ప్రభుత్వ శిక్షణ పూర్తి అయిన చోట్ల ఎర్రబెల్లి ట్రస్టు, ఇతర దాతల సహకారంతో శిక్షణను కొనసాగిస్తున్నానని, ప్రస్తుతం కే.నరసింహ రెడ్డి (కే.ఎస్.ఆర్ కంపనీ) ద్వారా గౌతమ్ జైన్, ఫోకర్ల గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్, సి.యస్.ఆర్ ఫండ్ సమకూర్చటం జరిగిందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ తీసుకున్న మహిళలతో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు పాలకుర్తి నియోజకవర్గంలోని 6 మండలాలలో 33 సెంటర్లు ఏర్పాటు చేసి, 3వేల 861 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.తొర్రూర్ మండలంలో 605 మందికి, తొర్రూర్ మునిసిపాలిటిలో200 మందికి, రాయపర్తి మండలంలో 798 మందికి, పెద్దవంగర మండలంలో 404మందికి,పాలకుర్తి మండలంలో 753 మందికి, దేవరుప్పుల మండలంలో 702 మందికి, కొడకండ్ల మండలంలో 399 మందికి,మొత్తం నియోజకవర్గంలో 3 వేల 861 మందికి శిక్షణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేయాలి

తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో హమాలీ, కూలీ, దడవాయి, బండిహమాలీ, యార్డ్ క్లీనింగ్ వర్కర్స్ ధర్నా అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన గ్రేడ్ 3 సెక్రటరీ రాజేంద్రప్రసాద్‌కు కార్మికుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ కార్మికులకు సమగ్ర చట్టం చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మార్కెట్లో పనిచేస్తున్న టువంటి అసంఘటితరంగా కార్మికులు హమాలీ, కూలీ, బండ్ల హమాలీ, దడ్వాయి, యాడ్ క్లీనింగ్ వర్కర్స్‌కు ఈ సంవత్సరం ఇవ్వవలసినటువంటి బట్టలు వెంటనే అందజేసి వారికి మార్కెట్ నుండి ఏలాంటి షరతులు లేకుండా లైసెన్సులు జారీ చేసి లైసెన్స్ పై 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని, మార్కెట్లో పనిచేసేటువంటి కార్మికులకు ఈఎస్ఐ అమలు చేసి కార్మికుల కుటుంబానికి ఆరోగ్య సౌకర్యాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బట్ట మేకల రాజు, బండి రాజు, శ్రీనివాస్ రెడ్డి, యాకయ్య, యాకూబ్, కాసు సూరయ్య, సంజీవ, కష్ణ, సీతారాం, శ్రీను, సురేష్, సాంబలక్ష్మి, మంజుల, నీల, హేమ, సుమతి, సోనా, లక్ష్మి, పద్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు

ఎస్‌జిఎఫ్ఐ స్కూల్ గేమ్స్‌కు 15 మంది ఎంపిక

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇనుగుర్తి మండల స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు సంబందించి జోనల్ స్థాయికి 15 మంది విద్యార్థులు నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని మేచరాజు పల్లి కాంప్లెక్స్ మేచరాజుపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శాగంటి స్వామి బుధవారం తెలిపారు. జూనియర్ బాలికల విభాగం కబడ్డీలో నలుగురు, ఖోఖోలో ముగ్గురు, సీనియర్ బాలుర విభాగం కబడ్డీలో నలుగురు, ఖోఖోలో ముగ్గురు, వాలీ బాల్ సీనియర్ విభాగంలో కోటగిరి రాంచరణ్ ఎంపిక కాగా, విద్యార్థులు ఆటలో మంచి నైపుణ్యం ప్రదర్శించి ఎక్కువ మంది ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాగంటి స్వామి, ఉపాధ్యాయ సిబ్బంది శశి కుమార్, చాంద్, రాజ్ కుమార్, రమేష్, సింహాద్రి, రాఖేష్‌లు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే మూడవ లైన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైల్వే మూడవలైన సమస్యలను పరిగెత్తిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైల్వే మూడవ లైను కొరకు చేపడుతున్న భూసేకరణ సమస్యలను సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే మూడవ లైను కొరకు జిల్లాలోని కురవి గార్ల కేసముద్రం మండలాలలోని గ్రామాలలో 59.14 ఎకరాలు భూ సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. సదరు సర్వే చేసిన భూముల రైతులతో సావధానంగా మాట్లాడి ఒప్పించాలన్నారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణ కొరకు రైతులకు అందజేసిన నష్టపరిహారం వారి ఖాతాలలో జమ అయిందా..? లేదా..? పరిశీలించాలన్నారు. అనంతరం 930పి జాతీయ రహదారి వలిగొండ నుండి భద్రాచలం వరకు చేపడుతున్న పనులను సమీక్షిస్తూ మహబూబాబాద్ డివిజన్‌లో 9 కి.మీ, తొర్రుర్ డివిజన్‌లో 26.69 కి.మీ.ఉందన్నారు. జాతీయ రహదారి పనులు తొర్రుర్ వరకు వచ్చాయని, మహబూబాబాద్ తొర్రుర్ రహదారుల మరమ్మతులు వేగవంతంగా చేపట్టాలన్నారు. సాలార్‌తండా నుండి ఆర్తి గార్డెన్ వరకు ఉన్న 6 కి.మీ.రహదారిని సిబ్బందిని 2 బృందాలుగా చేసి 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆర్డీఓ మహబూబాబాద్‌ను ఆదేశించారు. జాతీయ రహదారి 365 బొద్దు గొండ, వేప చెట్టు తండాల వద్ద రహదారి పనులను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జాతీయ రహదారుల ఈఈ విద్యాసాగర్, మహబూబాబాద్, తొర్రుర్ ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, సర్వే అధికారి నర్సింహమూర్తి, కేసముద్రం, కురవి, గార్ల, మహబూబాబాద్ తహసీల్దార్‌లు నరేష్, సునీల్ ,స్వాతి బిందు, ఇమ్మనియెల్ సర్వే అధికారులు సంజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

మూడు రోజుల శిక్షణకు గోపతండ సర్పంచ్ ఎంపిక

నవతెలంగాణ-నర్సింహులపేట

మూడు రోజుల శిక్షణ సామర్థ్య పెంపుకు మండలంలోని గొపతండ సర్పంచ్ అజ్మీర లక్ష్మి ఎంపికైంది. మహబూబాబాద్ జిల్లా నుండి ఏడుగురు మహిళా సర్పంచులు శిక్షణ కార్యక్రమానికి హాజరుకానున్నారు. శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ సంస్థ (పీఆర్ఐ) గ్రామీణ స్థానిక స్వపరిపాలన వ్యవస్థ పై పంచాయతీ నిధుల వినియోగం, పాలన, గ్రామసభ నిర్వహణ, ఇంటి, నీటి పన్నుల వసూళ్ల పై అవగాహన కల్పించనున్నారు. ఈనెల 21,22,23, తేదీలలో మహిళా సర్పంచులకు హైదరాబాదులోని టిఎస్ఐఆర్డి రాజేంద్రనగర్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకు నర్సింహులపేట మండలం గోపతండ సర్పంచ్ అజ్మీర లక్ష్మి ఎంపిక అవ్వడం పట్ల ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-గూడూరు

తక్షణమే తునికాకు బోనస్ విషయంలో జరిగిన అ క్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని తక్షణమే అర్హులైన కూలీలందరికీ బోనస్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం గూడూరు, గంగారం కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో గూడూర్ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ అశోక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు కొట్టం అచ్చన్న, జోగ రణధీర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గజ్జి లింగన్న, శ్రీశైలం, జీవన్, ముయ్యబోయిన భద్రక్క, జోగ వీరస్వామి, కొట్టం వజ్జయ్య, వాసం భద్రయ్య, సాంబరాజు, కొట్టం సరిత, వీరలక్ష్మి, కమల, సునీత, రాజేశ్వరీ, వెంకట లక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గాజులగట్టు, తీగలవేణి గ్రామాలకు చెందిన పలువురు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. గాజులగట్టు గ్రామం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వడ్లకొండ దినేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామయూత్ అధ్యక్షుడు భాషికాల ముఖేష్, యూత్ ప్రధాన కార్యదర్శి భాషికాల సాయిబాబు, తాటి మనోజ్, నరేష్, పెనుక శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తీగలవేణి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సోలం సతీష్, చాంద్ పాషా, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల సీనియర్ నాయకులు గోపిశెట్టి పెద్ద మల్లయ్య, కంకటి ఉప్పలయ్య, యాదవ రెడ్డి, మండల నాయకులు తండా యాకాంబ్రం, కన్నె బోయిన వెంకన్న, గోపిశెట్టి శ్రీను, కంకటి ముక్తీశ్వర్, ముత్యం రవి గౌడ్, గోపగాని యాదగిరి, గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్



నవతెలంగాణ-మహాదేవపూర్

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన దామెరకుంట శ్రీకాంత్‌ను మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించారు. బుధవారం నియామక పత్రాన్ని మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్ అందజేశారు. పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేయాలి అశోక్ కోరారు.

గిరిజన గురుకుల బాలుర కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా జీకే బుచ్చయ్య



నవతెలంగాణ - కాటారం

కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా జీకే బుచ్చయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం బుచ్చయ్యను కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు సిరిసిల్ల శ్రీనివాస్, జక్కు వీరయ్య, బి రాజు సన్మానించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

కలెక్టరేట్‌లను ముట్టడించిన అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వానికి కనబడట్లేదా..

సీఐటీయూ రాష్ట్ర నాయకులు బంధు సాయిలు..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, ఆయాలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు బంధు సాయిలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి చెన్నూరి రమేష్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని అన్నారు. 40 సంవత్సరాలకు పైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించట్లేదని వాపోయారు. మన పక్కనే ఉన్న తమిళనాడు, రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాయని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండుగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి సౌకర్యాలు అంగనవాడి ఉద్యోగులకు కల్పించడం లేదన్నారు. వెంటనే వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యవని, జయప్రభ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాస్ టీచర్లు పద్మ, అన్నపూర్ణ, రామ. స్వప్న, సత్యవతి, నిర్మల, జ్యోతి, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ, ఏఐటీయూసీ



నవతెలంగాణ -ములుగు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించా లని రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీ యూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం డీఎల్ఆర్ ఫంక్షన్ హల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ తీసీ కలెక్టర్ కార్యాలయం ముట్ట డించారు. కలెక్టర్ రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నా సుమారు రెండు గంటల పాటు జరిగింది. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్య దర్శి రత్నం రాజేందర్, ఏఐటీయూసీ జిల్లా కా ర్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చడం లేదన్నారు. సమ్మె నోటీస్ ఇచ్చిన సంఘాలను చర్చలకు పిలవకుండా, సమ్మెలో లేని సంఘా లను, ప్రభుత్వ మోచేతి నీళ్ళు తాగే సంఘాలను పిలిచి చర్చలు జరిపి సమ్మె విచ్ఛిన్నంకు కుట్ర లు చేసిందన్నారు. సమస్యలు పరిష్కరించ కుంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వా నికి సమాధి కడతారని అన్నారు. సీఐటీయూ, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్, ఇరు సంఘాల నాయకులు కట్ల రాజు, రాజేందర్, మహేష్, అంగన్‌వాడీ యూనియన్ ల జిల్లా నాయకులు కె సరోజ, సమ్మక్క, కృష్ణ కుమారి, మీణకుమారి, ప్రేమకుమారి, అరుణ కుమారి, వెంకటరమణ, పద్మ రాణి, సమ్మక్క, జమున, మోక్ష, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాల కార్డులు పంపిణీ : ఎమ్మెల్యే దుద్దిళ్ల

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ ప్రజలకు బుధవారం తెలంగాణ కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల గురించి ఏఐసీసీ సెక్రెటరీ, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రచారం చేపట్టారు. ఆరు పథకాల కాంగ్రెస్ గ్యారంటీ కార్డ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ అగ్ర నేతలు ప్రకటించిన పథకాలను అధికారంలోకి వచ్చిన అనంతరం 100 రోజుల్లో పక్కాగా అమలు చేస్తుందన్నారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పథకాలపై వివరించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజల కష్టాలు తీరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోట రాజబాబు, ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ, మండల అధ్యక్షులు ఎండి అక్బర్‌ఖాన్, యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, అంబడిపెల్లి సర్పంచ్ విలాసరావు, సూరారం ఎంపీటీసీ భర్త ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

నేడు మేడారంలో

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పర్యటన

మేడారంలో రూ.2.15 కోట్లతో అతిధి గృహానికి భూమి పూజ

రూ. 13.24 కోట్ల అంచనాతో పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు



నవతెలంగాణ- ములుగు

దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గురువారం ములుగు జిల్లా మేడారంలో పర్యటించి మేడారంలో రూ. 13.24 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివద్ధి పనులకు ప్రణాళికలు చేయనున్నారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొంటారు. మేడారంలో రూ. 2.15 కోట్లతో 1500 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న దేవాదాయశాఖ అతిధి గృహ భవన సముదాయానికి భూమిపూజ నిర్వహిస్తారు. మేడారంలో రూ. 13.24 కోట్ల అంచనాతో పలు అభివద్ధి పనులకు ప్రణాళికలు చేస్తారు. రూ. 6కోట్లతో పరిపాలన భవనం, వివిఐపీ గెస్ట్ హౌస్, రూ. 2 కోట్లతో డార్మిటరీ హాల్, రూ. 1.50 కోట్లతో పూజారి గెస్ట్ హౌస్, రూ. 1.06 కోట్లతో శుభధ మండపం, కన్నెపల్లిలో రూ.94 లక్షలతో సమ్మక్క పూజ మందిరం, కన్నెపల్లిలో రూ. 94 లక్షలతో సారలమ్మ పూజ మందిరం, రూ. 50 లక్షలతో జంపన్న వాగు పరిసర ప్రాంతంలో దేవాదాయ శాఖ స్థలంలో పాఠశాల భవన నిర్మాణ పనులకు పరిపాలనపరమైన అనుమతులు లభించాయి. మిగితా ప్రక్రియ అంతా పూర్తి కాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 12 గంటలకు మేడారం చేరుకుని సమ్మక్క- సారలమ్మను దర్శించుకుంటారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ప్రజలకు అవగాహన పరచాలి : జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

పారిశుద్ధ్య పనులపై ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని జెడ్పీ సీఈఓ ప్రసునారాణి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్ నుంచి క్రాస్‌రోడ్డులోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాల వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. డిగ్రీ కళాశాల విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ గ్రామాల్లోని వీధులు, రోడ్లు శుభ్రంగా ఉండాలన్నారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం లేకుండా చూడాలన్నారు. గ్రామ గ్రామాన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలపై సర్పంచులు కార్యదర్శులు దృష్టి పెట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తూ స్వచ్ఛభారత్ చేపడుతున్నట్లు సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ప్రేమలత, సర్పంచ్ రామ్మూర్తి, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఉప సర్పంచ్ కర్ల అరుణ, ఎంపీడీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వైద్యులు మంకిడి వెంకటేశ్వర్లు, జీపీ సిబ్బంది రవీందర్, వెంకన్న, దయాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

24వ తేదీన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఏరియా కమిటీ ఎన్నిక : రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 24వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లోని ఇల్లందు క్లబ్ హౌస్‌లో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఏరియా నూతన కమిటీని ఎన్నుకోవడం కోసం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గోల్డ్ రమేష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గిరిజన ఉద్యోగుల ముఖ్య నాయకుల సమావేశంలో గొల్ల రమేష్ మాట్లాడుతూ గతంలో భూపాలపల్లి ఏరియాకు నియమించిన గిరిజన ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఏరియా కమిటీ మూడు సంవత్సరాల కాలం ముగిసిందని అన్నారు. గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కరించడానికి తిరిగి నూతన కమిటీని ఎన్నుకుంటున్నట్టు తెలిపారు. సింగరేణి భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి గిరిజన ఉద్యోగులు ఈ ఎన్నికల్లో అధిక సంఖ్యలో పాల్గొని కమిటీని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి గిరిజన ఉద్యోగు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కర్ణ, నాయకులు అజ్మీర శంకర్ భూక్య దేవా, ఐ మోతీలాల్, ఎం రామారావు, ఏ శంకర్, బి భద్రు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరాహార దీక్ష @17వ రోజు

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు బుధవారం 17 రోజు జిల్లా కేంద్రంలో గల వినాయక మండపానికి వెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 22000 మంది సమగ్ర శిక్షా ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని గణపతి విగ్రహంకు వినతి పత్రం అందించారు. ఆ లోపు కనీస వేతన స్కేల్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగులందరికీ 10 లక్షల జీవిత భీమా, రూ.5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు చిరంజీవి, లక్ష్మి రవి, నర్సింగ్, బిక్షపతి, అనిత,నర్సింగ్, తిరుమల, స్వాతి, సరిత, దేవి, సిఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ- భూపాలపల్లి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో నోడల్ అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. అక్టోబర్ 4న తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామన్నారు. అక్టోబర్ మొదటి రెండు వారాల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నదని, నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల నిర్వహణ కోసం కేటాయించే సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జరగాలని తెలిపారు. పోలింగ్ అధిక శాతం నమోదయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాల్లో విస్తతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చు పై పకడ్బందీ నిఘా ఉండాలని తెలిపారు. సి విజల్ వినియోగం పై ప్రచారం కల్పించాలని అన్నారు. మీడియా సర్టిఫికెషన్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు, పేయిడ్ న్యూస్, మీడియా సెంటర్ ఏర్పాటు తదితర అంశాలపై పాత్రికేయులకు ముందుగా సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో 1950 నెంబర్‌కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల ఓటర్లు పోలింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ రాములు, డీఆర్డిఈఓ పురుషోత్తం జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, సీపీఓ శామ్యూల్, డీఈఓ రామ్‌కుమార్, డీఎఫ్ఓ అవినాష్, డీపీఆర్ఓ శ్రీధర్, ఈడి ఎస్‌సి కార్పొరేషన్ వెంకటేశ్వరరావు, ఉద్యానవనశాఖ అధికారి సంజీవరావు, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి సునిత, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రావన్ రవాణా అధికారి సంధాని పాల్గొన్నారు.



మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించి మాట్లాడారు. చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ తదితర చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని యువతకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు రవాణా జరగకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యాలయాలకు దూరంలో మద్యం షాపులు ఉండాలని, బెల్ట్ షాపులపై ఫిర్యాదులు వస్తే మూసివేయించి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కూల్ కు దగ్గర ఉన్న కిరాణా, పాన్ షాపులను తనిఖీ చేయాలని అన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం ఉన్న పిల్లలను బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని అన్నారు. దీని కోసం జిల్లాలో అందుబాటులో ఉన్న సైకాలాజిస్ట్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. జిల్లాలో అవసరమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను పోలీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని అన్నారు. డీఎస్పీ రాములు, డీపీఆర్ఓ వి శ్రీధర్, డీఈఓ రామ్‌కుమార్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ-కెవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లాలోని రేషన్ కార్డు లబ్దిదారులు ఈ-కెవైసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తన చాంబర్ లో రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డు దారులందరూ వెంటనే సమీప రేషన్ దుకాణంలో రేషన్ డీలర్ వద్ద ఉన్న ఈపాస్ యంత్రంలో తమ ఆధార్ కార్డు తో ఈ కేవైసి వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈకేవైసీ చేయకపోతే రేషన్ కార్డ్ రద్దువుతోందంటూ వదంతులు వస్తున్నాయని, అవి నిజం కావన్నారు. ఈ-కేవైసి ప్రక్రియకు రేషన్ కార్డులకు సంబంధం లేదని తెలిపారు. రేషన్ కార్డు లోని కుటుంబ సభ్యులంతా రేషన్ షాపు డీలర్ వద్ద ఈ కేవైసీ పూర్తి చేస్తే వారికి ఐదు లక్షల రూపాయల విలువగల ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తారన్నారు. జీవనోపాధి కోసం లేదా వివాహాలు చేసుకుని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లిన లబ్దిదారులు తమ సమీప రేషన్ షాపులోని రేషన్ డీలర్ వద్ద ఈ - కేవైసీ ప్రక్రియ పూర్తి చేయవచ్చని అన్నారు.



నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం షెడ్యూల్డు కులాల సేవ సహకార అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలం గోర్లవీడు గ్రామంలో 39మంది భూమి కొనుగోలు పథకం లబ్దిదారులకు పంట సహాయం కింద రూ.7,09,195 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు 51 ఎకరాల భూమిని కొనుగోలు చేసి గ్రామంలో ఉన్న మహిళలకు అందజేశామన్నారు. నిరుపేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. గృహలక్ష్మి పథకంలో అర్హులైన వారికి త్వరలోనే ఇళ్ల నిర్మించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. దళిత కుటుంబాల్లో వెలుగులు నింపాలని దళిత బంధు పథకం అమలులో పెట్టిందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు రూ.51000 సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మండల లావణ్య సాగర్ రెడ్డి, సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ మైనొద్దిన్, మాజీ మండల అధ్యక్షులు రవీందర్ ఏఎంసి డైరెక్టర్ లు మల్లేష్, రవీందర్ రెడ్డి, రాజు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలిస్టేషన్‌లో జిల్లా ఎస్పీ తనిఖీలు

నవతెలంగాణ - ములుగు

జిల్లా లోని కన్నాయిగూడెం పోలిస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని రికార్డ్స్‌ను కేసుల నమోదు వాటి స్థితి గతులను ఎస్సై, సీఐలను అడిగి తెలుసుకుని తగు సూచనలను సలహాలు ఇచ్చారు. స్టేషన్ లోని ఆయుధాలను వాటి యొక్క నిర్వహణ భద్రత వంటి అంశాలను పరిశీలించారు. పోలిస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. భద్రత కోణంలో మరింతగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు వారికీ కనీస సౌకర్యలను సమాకూర్చాలని, ఫిర్యాదు పట్ల వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సిఐ ఏటూరునాగారం రాజు, ఎస్ఐ సురేష్, పోలిస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలి : కేజీకేఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

కల్లు గీత కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 22న ఇందిరాపార్కు మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. సంఘం అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. గీత కార్మికులకు గత సంవత్సరం గౌడ ఆత్మీయ సమ్మెళనం లో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు 11 నెలలు అయినా అమలు చేయక పోవడం సమంజసం కాదని అన్నారు. గీత కార్మికుల కు సేఫ్టీ మోకులు అందిచాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని అన్నారు. గీతన్న బీమాపై విది విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ లో గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కు అందరికి సొసైటీ లు పునరుద్దరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22 న తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల బాద్యులు బుర్ర వేణు గౌడ్, బొమ్మగాని రమేష్ గౌడ్ జక్కు మొగిలి గౌడ్ బొమ్మగాని జానీ గౌడ్, దోనికల మల్లికార్జున్ గౌడ్ పూజారి సారంగం గౌడ్, శ్రీను గౌడ్ నర్సయ్య గౌడ్, రాంబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యం : ములుగు డీఎస్పీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజలకు అందుబాటులో ఉండి రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అధికారులతో కలిసి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు మెరుగుపర్చడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. ఎటువంటి క్లిష్టమైన నేరాలు అయినా నూతన టెక్నాలజీని ఉపయోగించి కేసులను చేధించడంలో పోలీసులు ముందుండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇచ్చి మెరుగైన సేవలు అందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పటాలని, డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవరించాలని అన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని అన్నారు. రోడ్డు భద్రత, ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. మావోయిస్టు ల కార్యకలపాలపై ఎల్లపుడు నిఘా ఉంచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు అనేక అపోహలు సృష్టించి వారి సాధారణ జీవనానికి విఘాతం కలిగించే అవకాశం ఉందన్నారు. పోలీస్‌లు ప్రజలతో మమేకమై వారి నుంచి సమాచారం సేకరిస్తూ మావోయిస్టు భావజాలం దరిచేరకుండా చైతన్యపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ గ్రామాలను నిర్మించుకుందాం

డివిజనల్ పంచాయతీ అధికారి

నవతెలంగాణ-మంగపేట

చెత్తా చెదారం, మురికి నీటి నిల్వలు లేని పరిశుభ్రమైన స్వచ్ఛ గ్రామాలను నిర్మించుకుందామని డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూప అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్, కార్యాలయ సిబ్బంది స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయ ఆవరణలో శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం నుండి తెలంగాణ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారం చేపట్టారు. ఈ సంధర్భంగా స్వరూప మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకంటేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మమత, ఐకేపీ ఏపీఓ.అప్పారావు , పలు గ్రామాల మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరం

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని సీతారాంపురం గిరిజన గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 100 మంది గిరిజనులకు పైగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారులు భవ్య శ్రీ, ఆరోగ్య సూపర్‌వైజర్ లక్ష్మి డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాఫెడ్ డైరెక్టర్ లుర్ధ్ రాజు, మండల కోఆర్డినేటర్ హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ వెంకటాపురం రెండు మండలాల సిబ్బంది ప్రశాంత్, నరేష్, ఇందిర, పద్మ ఉషా, రమాదేవి భాస్కర్ ప్రసాద్, సుజల పాల్గొన్నారు.

ముర్రుపాలతోనే తల్లి,బిడ్డకు శ్రేయస్కరం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తల్లి శిశువుకు జన్మనిచ్చిన మూడురోజులపాటు ముర్రుపాలు పట్టిస్తేనే తల్లికి, బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని అంగన్‌వాడీల మండల సూపర్ వైజర్ సరస్వతి అన్నారు. పోషణ్, తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామ అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్ వైజర్ హాజరై మాట్లాడారు ముర్రుపాల ప్రాధాన్యత, అంగన్ వాడిల్లో లభ్యమైయ్యే పోషకాహారాలు, బాలామృతంపై వివరించారు. కిశోర బాలికలకు కిశోరామృతం అందించారు. అనంతరం చిన్నారులకు హ్యాండ్ వాష్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ- ములుగు

బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ములుగు పట్టణానికి చెందిన సుమారు వందమంది బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన సుమారు వందమంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారని తెలిపారు. త్వరలోనే మల్లంపల్లిని మండలం చేసి వారి ఆకాంక్షను నెరవేర్చే రోజు దగ్గరలోనే ఉన్నదని అన్నారు. ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి కోట్ల రూపాయల నిధులను కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ . సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎఫ్‌లో చేరుతున్నారని, మరి కొంతమంది చేరెందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్,పార్టీ సీనియర్ నాయకులు మల్క రమేష్,ఎంపీటీసీ లు లాలూ,సత్యనారాయణ,గొర్రె సమ్మయ్య,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా పాప పవన్, యాకుబ్, రూప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహాదేవపూర్



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జవహర్‌నగర్ కాలనీకీ చెందిన అంబాల సంజీవ్ కూలి పనికి వెళ్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. రెండు నెలల కిందట గుండె పోటు రాగా ఆపరేషన్ చేయించుకున్నాడు. నాటి నుంచి సంజీవ్ మంచానికే పరిమితమయ్యాడు. అతని భార్య కూడా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో వారి కుటుంబ పోషణ భారంగా మారింది. వారి పిల్లల చదువులు కూడా ఆగిపోయే పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ స్పందించి ఉదారత చాటుకున్నారు. బుధవారం వారి ఇంటికి వెళ్లి రూ.3000 ఆర్థిక సాయంతోపాటు, బియ్యం బస్తా అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఓరగంటి సాగర్, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, అంగోత్ వినోద్, రేగళ్ల దిలీప్, గుడెపు పవన్, జరుపుల వంశీ, ఆగాలా సాయి అక్షేయ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని చిన్నతుండ్ల గ్రామానికి చెందిన సుధా మల్ల రంగయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో అక్షుడి ఇన్కమ్ ప్లాన్ పాలసీ రూ.16, 350 ప్రీమియంతో పాలసీ తీసుకున్న కొన్ని రోజులకు జ్వరంతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య, నామినీ సుధా మల్ల రాధకు బుధవారం రూ. లక్ష 91వేల విలువైన ప్రమాద బీమా చెక్కును మండల రైతు సమన్వయ వేదిక చైర్మన్ గోనే శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పులిగంటి మమత నరసయ్య అందజేశారు. బీమా అనేది ప్రతి కుటుంబానికి ధీమాని, ఆర్థికమైన భరోసాని ప్రతి కుటుంబం తమకు తగినంత జీవిత బీమా పాలసీ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఓ లింగన్నపేట శ్రీధర్, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు ఏజీఎం అట్ల సురేష్ , మేనేజర్లు పైడాకుల రమేష్, సకినాల సంతోష్ పాల్గొన్నారు..

భూ తగాదాలతో ఒకరి హత్య

ఇద్దరికి గాయాలు... పరిస్థితి విషమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం గ్రామంలో భూ తగాదాలతో ఒకరి హత్యతోపాటు ఇద్దరికి గాయాలు కాగా వారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. కాళేశ్వరం పోలిస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ కిరణ్ వివరాలు వెల్లడించారు.

కాళేశ్వరానికి చెందిన నారా ఈశ్వర్ మామ పట్టి రాములు వీఆర్ఏ ఉద్యోగం వారసత్వంగా ఈశ్వర్ భార్యకు రావాల్సి ఉంది. కాగా పట్టి మల్లేష్ కోర్టు ద్వారా వీఆర్ఏ ఉద్యోగాన్ని వారికి దక్కకుండా చేశాడు. భూతగాదాల విషయంలో నారా ఈశ్వర్‌కు, పట్టి మల్లేష్‌కు 15 సంవత్సరాల నుండి గొడవలు జరుగుతున్నాయి పలుమార్లు పంచాయతీలు కూడా జరిగాయి. ఈ క్రమంలో 18.9.2023న కాళేశ్వరం సెంటర్ లోని చంద్రశేఖర్ రెడ్డి కిరాణం షాప్ వద్ద నారా ఈశ్వర్ కూర్చుని ఉండగా పట్టి మల్లేష్ రాగా ఇద్దరి మధ్య మాట మాట పెరిగి వాగ్వాదం జరిగింది. దీంతో ఈశ్వర్ చేతిలో ఉన్న కర్రతో మల్లేష్‌పై దాడి చేశాడు. అక్కడే ఉన్న లేతకారి రమేష్ ఇద్దరిని సముదాయించి అక్కడినుంచి పంపించి వేశాడు. వెంటనే మల్లేష్ కొడుకు హరీష్, భార్య పోషక్క వచ్చి ఈశ్వర్‌తో గొడవ పడ్డారు. విషయం తెలుసుకున్న ఈశ్వర్ అత్త పట్టి వెంకటమ్మ వచ్చి పథకం ప్రకారం పట్టి మల్లేష్, పోషక్క, హరీష్‌లపై కర్రలతో దాడి చేసి వెళ్లిపోయారు. గాయాలపాలైన మల్లేష్,పోషక్క, హరీష్‌లను స్థానికులు మహదేవ్ పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించగా అదే రోజు పట్టి మల్లేష్ మృతిచెందాడు. పట్టి హరీష్, పోషక్క ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. బుధవారం పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి నిందితులు నారా ఈశ్వర్, పట్టి వెంకటమ్మతోపాటు బాలుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి మూడు కర్రలు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాళేశ్వరం ఎస్సై లక్ష్మణరావు కానిస్టేబుల్స్ రమేష్, బాల్ సింగ్, గౌస్, శ్యామ్, ధనుంజయ్, అన్వేష్, హెూంగార్డు తిరుపతిని సీఐ అభినందిచినారు.

సర్పంచ్‌కు విశ్రాంత ఉద్యోగుల సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

సర్పంచ్ శ్రీపతిబాపు, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, గ్రామ కార్యదర్శి సమ్మయ్య కార్య దీక్షను అభినందిస్తూ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సిరిపురం రాజేశ్వర్ రావు,అరెందల వెంకన్న,విక్రమ్ సింగ్,శంకర్ సింగ్, రాం చందర్ రావు, సత్యనారాయణ, లక్ష్మణ్ రావు,గొట్టెముక్కల లక్ష్మిజిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు అలీం ఖాన్, మైనార్టీ నాయకులు మగ్బూల్,నాయకులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు రజిత తుంగాని డాక్టరేట్ పొందారు. హనుమకొండ జిల్లా నివాసి అయిన ఆమె హర్యానా ఎస్ఐఐఎం యూనివర్సిటీలో స్టడీ ఆఫ్ ఇంపాక్ట్ అఫ్ క్లైమేట్ చేంజ్ ఆన్ ప్లాంట్ స్పీసీస్ డిస్ట్రిబ్యూషన్ అండ్ డైవర్సిటీ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా పొందినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖనం తెలిపారు. బుధవారం ఆమెను వైస్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, డాక్టర్ రాజు, డాక్టర్ శ్రీనివాస్, వేముల రమేష్, పరశురాములు,రమేష్, రాజేందర్, మున్నయ్య, రవీందర్, మహేష్, మాధురి, అధ్యాపకేతర బృందం వేణు, కరింబి, రవీందర్, వెంకటయ్య, భాగ్యలక్ష్మి, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే....

బరిగలపల్లి ప్రధాన ఉపాధ్యాయుడు పోచన్న

నవతెలంగాణ- ములుగు

పరిసరాల పరిశుభ్రత తో మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని బరిగలపల్లి ప్రధాన ఉపాధ్యాయుడు పోచన్న అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బరిగలపల్లిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిగ లత నర్సింగరావు హాజరై పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి దీకొండ అనిల్, సిబ్బంది రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ర్యాలీ

నవ తెలంగాణ-గోవిందరావుపేట

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బుధవారం మండలంలో భారీగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల వారు, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సుమారు 300 మోటార్ సైకిళ్ళు తో మచ్చాపు రం గ్రామం నుండి పస్రా గ్రామం వరకు 163వ జాతీయ రహదారిపై వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కాకతీయ కమ్మ సంఘాల వారు మద్దతు ప్రకటించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవా నాయక్ ర్యాలీ అగ్ర భాగాన ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా ప్రభాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీజేపీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ముడుతనపల్లి ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్ రావు తెలిపారు. బుధవారం అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకొని నియామక పత్రాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రు పట్ల సునీల్ రెడ్డి అందజేశారు. .మండల అధ్యక్షునిగా ముడతనపల్లి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శులుగా గిట్ల శ్రీనివాసరెడ్డి, సబవత్ నాగరాజు, లొడియ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు ఇండ్ల అశోక్, రాగం సతీష్,నేరుడు కొమ్మ సుగుణాకర్ రావు, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా లింగన్నపేట అశోక్, కార్యదర్శిగా దడిగొప్పుల రాజు, ఉట్నూరి శ్రావణ్‌ను ఎన్నుకుని నియామక పత్రాలు అందించారు.

వంట కార్మికుల పెంచిన వేతనాలు విడుదల చేయాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభం

నవతెలంగాణ- ములుగు



వంట కార్మికులకు పెంచిన వేదనాలు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి నిరవధిక సమ్మె భాగంగా ములుగులో సమ్మెను ప్రారంభించారు. అందులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం వద్ద సమ్మెను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ప్రారంభించి మాట్లాడారు. 2023 ఫిబ్రవరి 15 న వేతనాలు పెంచుతున్నట్లు జీవో 8 విడుదల చేశారని, నేటికీ వేతనాలు అందలేదు అన్నారు. నాటి నుండి నేటి వరకు పెంచిన వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని అన్నారు. వంట కార్మికుల అక్రమ తొలగింపులను నిరోధించాలని కార్మికులకు నియామక పత్రాలు అందించి గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. మెనూలో రాగి జావా కొత్తది ప్రవేశపెట్టారని, భవిష్యత్తులో అల్పాహారం కూడా అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారనీ, అవన్నీ అమలు జరగాలంటే మెనూ చార్జీలు కూడా పెంచాలని అన్నారు. ప్రతి విద్యార్థికి 25 రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల పాఠశాలల ప్రారంభం నుండే వంట సరుకులు మొత్తం ప్రభుత్వం సరఫరా చేస్తామని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మండలాల నుండి వంట కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెకు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మద్దతుగా పాల్గొన్నారు. నాయకులు క్రిష్ణ కుమారి, మీనాకుమారి, సమ్మక్క,,)ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య మండల నాయకులు జైలు పోతుల పైడి బాబు,కొక్కుల రాజేందర్,కట్ల రాజు,సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామల రమ, గున్నాల రాజకుమారి, జనగాం శోభ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా పవన్

నవతెలంగాణ - కాటారం

జనసేన పార్టీ కాటారం మండల అధ్యక్షుడిగా మద్దుల పల్లి గ్రామానికి చెందిన జనగామ పవన్ నియమితులయ్యారు. బుధవారం పవన్ విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణలో జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంథని ఇన్‌చార్జి మాయ రమేష్ మండల అధ్యక్షునిగా తనను నియమించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్, మాయ రమేష్ లకు హృదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి నేమూరి శంకర్ గౌడ్, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మాయ రమేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బీఆర్ఎస్ పార్టీ కోవర్ట్.. చల్లా

నవతెలంగాణ -మహాముత్తారం

బీఆర్ఎస్ కోవర్టు చల్లా నారాయణ రెడ్డి అని మహాముత్తారం మండల అధికార ప్రతినిధి బోడా బాలాజీనాయక్ అన్నారు. బుధవారం మండలం లోని యామన్‌పల్లిలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూ బకాసురుడు చల్లా నారాయణ రెడ్డి అన్నారు. ఆయన ఆస్తులను కాపాడుకోవడానికి కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి చేరారని అన్నారు. పుట్ట మధుకు టికెట్ ఇస్తే ఓర్వలేని కోవర్టు నాయకులు విమర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు అంబాల రాజబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వావిలా చంద్రయ్య రైతు కమిటీ అధ్యక్షుడు జాడి రాజయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వావిళ్ళ చంద్రయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎడ్లపల్లిలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మల్హర్‌రావు



నవ తెలంగాణ దినపత్రికలో బుధవారం విష జ్వరంతో బాలిక మృతి అనే వార్త ప్రచురితం కాగా మండల ప్రాథమిక వైద్యాధికారి రాజు స్పందించారు. ఎడ్లపల్లి గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. 38 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేటీపీపీలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం 500 మెగావాట్ల ప్లాంట్ లో బుధవారం ఉత్పత్తి నిలిచిపోయింది. మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్ లో బైలర్ ట్యూబులు లీకేజీ కావడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని పున ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నారు

మహిళపై అత్యాచార యత్నం ?

ఆలస్యంగా వెలుగులోకి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఓ మహిళను అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధి అత్యాచార యత్నానికి ప్రయత్నం చేయగా సదరు మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం బుధవారం వైరల్‌గా మారింది. స్థానికుల కథనం ప్రకారం ఈ నెల 17న బాధితురాలు బాత్రూంలో స్నానం చేస్తుండగా ఆ చోటా ప్రజాప్రతినిధి ఒక్కసారి ఆమెపై అత్యాచార యత్నానికి ప్రయత్నం చేయగా ఆమె కేకలు వేయడంతో బైక్ వదిలి పరుగులు తీసినట్లుగా తెలిసింది. మహిళ మనస్తాపానికి గురై ఈ నెల 19న రాత్రి పురుగుల మందు సేవించింది. చికిత్స కోసం బదువులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వందపడకల ఆసుపత్రికి తరలించారు. బాధిత మహిళ కొయ్యూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

సంక్షేమ పథకాలు అందించడంలో బీ ఆర్ఎస్ విఫలం

మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ -కాటారం

సంక్షేమ పథకాలు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని ఏవీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభలో మొదటిసారి మహిళ బిల్లును ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీని అని అన్నారు. చట్టసభలో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం శుభ పరిమాణం అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో తప్ప మరెక్కడ లేదని అన్నారు. జీతాలు సకాలంలో రాక ప్రభుత్వ ఉద్యోగులు కష్టాలు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ లాగా మోసపూరిత ప్రకటనలు చేసే పార్టీ కాదని అన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో హామీ ఇచ్చామని, అక్కడ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అమలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మహిళలకు మహిళ లక్ష్మీ పథకం లో రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ప్రతినెల 2500, తదితర కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ ఉద్యోగులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంతకాని సమ్మయ్య, సర్పంచులు బాసాని రఘువీర్, రఘురాం నాయక్, ఎంపీటీసీ మహేష్ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఎంపీపీ రాజ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

మేదరి సంఘం జిల్లా నాయకులు రమేశ్, పద్మ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గైని రమేష్, పెద్ది పద్మ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారివురూ సంయుక్తంగా మాట్లాడుతూ మేదర్లంతా ఐక్యంగా ఉండాలని, తద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. మేదర్లంతా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. మేదర్లంతా వెదురును ముడి సరుకుగా ఉపయోగించుకొని చాటలు, బుట్టలు, తడికలు అల్లుకొని చేతి వత్తి ఆధారంగా జీవిస్తారని అన్నారు. వారిపై ఫారెస్ట్ అధికారులు దాడులు చేయడం సరి కాదని అన్నారు. అనేక సందర్భాల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డి జాతి మొక్క అయిన వెదురుపై ప్రభుత్వం పలు ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. ఇతర కులాలకు అనేక పథకాలు ప్రకటించిన ప్రభుత్వం మేదరులకు ప్రత్యేకించి ఎటువంటి పథకం ప్రకటించలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే హరితహారంలో భాగంగా అన్ని ఏరియాలలో కొన్ని ఎకరాలలో, రోడ్ల ప్రక్కన వాటిని పెట్టి మేదర్లకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రేపాల లక్ష్మయ్య, రేపాల వేణు, చింతల రాజు, ఏకుల సాగర్, శేర్ల రమేశ్, మహిళా నాయకురాలు బూర పద్మ, వలిపిరెడ్డి అరుణ, గైని చంద్రశేఖర్, మసున సంపత్, చందా ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలను ఓఎస్డీ సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



భూపాలపల్లి, ములుగు జిల్లాల ఓఎస్డీ అశోక్ కూమార్ జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్ బృందాన్ని తీసుకొని మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో ని పోలీస్ స్టేషన్లను బుధవారం సందర్శించారు. పీఎస్‌లను భద్రత విషయాలను, అంతర్రాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్‌లకు సంబంధించిన విషయాలను ట్రైనీ ఐపీఎస్ బృందానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ కిరణ్‌కుమార్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, మహదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ పలిమెల ఎస్సై థామస్ రెడ్డి ఉన్నారు. సందర్శన అనంతరం కాళేశ్వరం నూతన పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటారు. వారి వెంట సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భూపాలపల్లి మండలం మొరంచ పల్లి గ్రామం బ్రిడ్జి వద్ద వరంగల్ భూపాలపల్లి జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి గాజుల బిక్షపతి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ప్రస్తావించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి అంతడుపుల సురేష్, జిల్లా కార్యదర్శి ఇంజపెల్లి ప్రవీణ్, ఎంఎస్పి చిట్యాల మండల కన్వీనర్ నేరెళ్ల ఓదెలు, ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ దోర్నాల భరత్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిలివేరి పవన్ దోర్నాల భార్గవ్, బోడికల శ్రీకాంత్ ఎంవైఎస్ జిల్లా నాయకులు మంద తిరుపతి, మొరంచ పల్లె మాజీ సర్పంచ్ దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో కార్యచరణ నిర్వహించాలి : బీజేపీ

నవతెలంగాణ- ములుగు



బూత్ స్థాయిలో కార్యకర్తలు కార్యచరణ నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధిస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లులు ప్రవేశపెట్టి చిత్త శుద్ధి చూపించారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అసాధ్యమైనవి నేడు సుసాధ్యం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ఉండి రాష్ట్రానికి తొమ్మిది లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయించిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కష్ణవేణి నాయక్, పార్లమెంటుకు కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, తెలంగాణ పాలసీ అండ్ రీసెర్చ్ ఇన్చార్జి ముఖ్య రాజు నాయక్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల కష్ణ, నగరపు రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బుక్ కే జవహర్లాల్, మండల విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అండగా ఉంటుంది

జెడ్పీ చైర్మెన్ పుట్ట మదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బాణాల లక్ష్మీ కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్‌రావు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

బుస్సాపురంలో పోషణ మాసం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏ డబ్ల్యుటీ ఇన్‌చార్జి అరుంధతి ఆధ్వర్యంలో గర్భిణిలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పిల్లలకు 6 నెలలవరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. నిరంతరం పరిశుభ్రతను పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ భారత్'పై ప్రతిభా పోటీలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని యూపీఎస్ పాఠశాలలో సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో బుధవారం 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్ర లేఖనం, మహిళలకు రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. పరిసరాల విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. తద్వారా ఉత్తమ విద్యార్థులుగా తయారవు తారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మెన్ చింతకుంట్ల సతీష్, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛహీ సేవా కార్యక్రమం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ హీ సేవా కార్యక్రమం చేపట్టారు. మహిళలకు రంగవల్లుల పోటీ నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులను ఎంపీడీవో పెద్ది ఆంజ నేయులు అందజేశారు. ఈ కార్య క్రమంలో వీఓఏ పెండ్యాల పుష్పలత, వీఓ అధ్యక్షురాలు తాళ్లపెల్లి రజిత, ప్రధానోపాధ్యాయులు, మహిళలు, గ్రామపంచాయితీ కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2వరకు నిర్వహించే పరిశుభ్రత కార్యక్ర మాల్లో భాగంగా బుధవారం రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. గ్రామ కార్యదర్శి సమ్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా రెండవ రోజు మహదేవపూర్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వంగపల్లి పరుశురాములు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డాక్టర్ రహత్ ఖానము ప్రిన్సిపాల్ పాల్గొని పర్యవేక్షించి విద్యార్థులకు సూచనలిచ్చారు. డాక్టర్ శ్రీనివాస్, వేముల రమేష్, డాక్టర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

పత్తిలో గులాబీ రంగు పురుగు సంకేతాల కోసం తనిఖీ

నవతెలంగాణ- వరంగల్

ఇటీవల, పంజాబ్ రాష్ట్రంలో పత్తి విత్తిన కొన్ని ప్రాంతాలు గులాబీ రంగు కాయతొలుచు పురుగుల బారిన పడ్డాయి. ముందుగా విత్తిన పత్తి పంట 60 మరియు 80 రోజుల మధ్య వయస్సు ఉన్నందున, పత్తి సాగు చేసే రైతులు గులాబీ రంగు కాయతొలుచు పురుగు సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి అందుబాటులో ఉన్న అన్ని నిర్వహణ వ్యూహాలను ఏకీకృతం చేయడం చాలా ముఖ్యం. అప్పుడు మాత్రమే ఈ గులాబీ రంగు కాయ తొలుచు పురుగు సమస్యను అంతం చేయగలరు. "గులాబీ రంగు కాయతొలుచు పురుగు, కాయ లోకి చొచ్చుకుపోతుంది. అందువల్ల బయటి నుండి దీనిని గుర్తించటం కష్టం. కావున రైతులు అప్రమత్తంగా ఉండడం, పూలు, పత్తి కాయ లను పరిశీలించడం ద్వారా గులాబీ రంగు కాయతొలుచు పురుగుల సంకేతాలను వెంటనే గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం మంచి ది" అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. అన్నారు. ఆయన వెల్లడించే దాని ప్రకారం, ఈ ముప్పును ఎదుర్కో వడానికి స్వల్పకాలిక పత్తి రకాలను అవలంబించడం, ఈ పురుగుల అభివృద్ధి నిరోధించడానికి పంట మార్పిడి విధానం అనుసరించటం, పంట అవశేషాల ను నాశనం చేయటం మరియు నత్రజనితో కూడిన ఎరువులను మెరుగ్గా వినియోగించటం వంటివి చేయడం ద్వారా ముప్పు తప్పించుకోవచ్చు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షనీయం : మహాలక్ష్మి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం మహాలక్ష్మి మాట్లాడుతూ రిజర్వేషన్ కల్పించడం వల్ల అరుదైన గౌరవం దక్కిందన్నారు. మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బాసాని సుగుణ, నాయకులు పలక గంగా, ఆత్కూరి ప్రేమలత, రజిని, మండల అధ్యక్షుడు గండేపల్లి సత్యం, నాయకులు వావిలాల జనార్దన్, గద్దం సత్యం, గద్దల హరిబాబు, విను కోళ్ల చక్రవర్తి, ప్రణయ్, రంజిత్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-కురవి

రాష్ట్రంలో 15 సంవత్సరాలుగా విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని కొలువై ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కి వినతి పత్రం అందించి వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్రంలో 20 రోజులుగా ఎస్ఎస్ఏ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరసన దీక్షలు ఒక్కో రోజు ఒక్కో పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో అందులో భాగంగానే శ్రీ వీరభద్ర స్వామి వారికి వినతి పత్రం అందించినట్లు ఆ సంఘం జాక్ నాయకులు ఖాదర్, వీరన్న, మంజుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కురవి వీరభద్రుడు ఎన్నో ఏండ్లుగా విద్యాశాఖలో పని చేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను కూడా తొందరగా పరిష్కారం అయ్యేలా స్వామివారి దీ వనలు ఉండాలని కోరినట్లు అందులో భాగంగానే నిరసన కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కల్పన, శోభన్ బాబు, ప్రభాకర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలోని 1వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శివరాత్రి వెంకన్న వ్యక్తి మృతి చెందగా బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 1వవార్డు కౌన్సిలర్ బుసాని రాము, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూనం శ్రావణ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు వెంకట్ రెడ్డి, రాయిపల్లి రాజు, యువత నాయకులు తుర్పటి రాంబాబు, వీరమనేని రాజు, సట్ల చంటి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన అడెపు మధు బుధవారం మృతి చెందగా కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, చింతపట్ల సునిల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, చీదురు తిరుపతి, గడుదాసు శ్రీనివాస్, చిరుకొండ వీరస్వామి, తాళ్ళపెల్లి శ్రీనివాస్, బందారపు రంజిత్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కార్డుకు ప్రజల్లో మంచి స్పందన

కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

తుక్కుగూడలో జరిగిన విజయభేరి బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేతలు ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులను ప్రకటించడం హర్షించదగ్గ విషయమని గ్యారంటీ కార్డులు ప్రకటించి మూడు రోజులు కావస్తున్న తరుణంలో ప్రజల్లో మంచి స్పందన వస్తోందని గ్రామీణ ప్రాంతాలలో రచ్చబండల దగ్గర ప్రజలు చర్చించుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ కార్డులని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి కర్ణాటక మాదిరిగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వా రా పోషకాహారం పంపిణీ...

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడి కేంద్రాలలో కార్యకలాపాలను నిర్విరామంగా కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా పోషకాహారం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి తెలియజేశారు.జిల్లాలో 1435 అంగన్వాడి కేంద్రాలు ఉండగా అందులో పోషకాహారం పంపిణీ కానీ 491 అంగన్వాడి కేంద్రాలకు విలేజ్ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్స్ , బిల్ కలెక్టర్లు లద్వారా టేక్ హెూమ్ రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు అదేవిధంగా డిజిటల్ పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు టీషర్టు లింకు ద్వారా ప్రతిరోజు నిర్వహిస్తున్నామన్నారు.


చిరుధాన్యాలతినే పిల్లలు ఆరోగ్యవంతులుగా పుడతారు

నవతెలంగాణ - మట్టెవాడ

చిరుధాన్యాలతో వండిన ఆహార పదార్థములను భుజించినట్లయితే గర్భిణీలకు పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని 40,32,41వ డివిజన్ల కార్పొరేటర్లు మరుపల్ల రవి,పల్లం పద్మ రవి, పోశాల పద్మ స్వామి అన్నారు. ఉర్సులోని సిఆర్సి సెంటర్లో కరీమాబాద్ అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన వారు గర్భిణీలకు శ్రీమంతం, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రసాన చేశారు. అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ నేటి రోజులలో అంగన్వాడి కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఆహార పదార్థం లను వినియోగించుకున్న వారందరూ ఆరోగ్యంగా క్షేమంగా ఉంటున్నారాన్నరు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో గర్భిణీలు బాలింతలు ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనిస్తూ ఉన్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో తమ పిల్లలను చిన్నప్పుడే చేర్పించినట్లయితే ఆహారపు అలవాట్లతో పాటు క్రమశిక్షణ కలిగిన వారవుతున్నారన్నారు ప్రతి పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్సుకరమన్నారు. ఐసిడిఎస్, సిడిపిఓ విశ్వజ మాట్లాడుతూ చిన్నపిల్లలకు బాలింతలు గర్భిణీలు పౌష్టికాహారం భుజించినట్లయితే ఆరోగ్యంగా ఉంటారని ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందాలనీ ఆకుకూరలు ,పప్పు దినుసులతో తయారుచేసిన కూరలను ఆహారంలో తీసుకున్నట్లయితే రక్తాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసిసూపర్వైజర్ మాధవి డిసి కార్తీక్ డిహెచ్ఈ డబ్ల్యూ పావనిలతో పాటు అంగన్వాడి టీచర్లు ఆయాలు తల్లులు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

ఆలిండియా పోలీస్ బ్యాట్మెంటన్ పోటీలకు పోలీస్ అధికారుల ఎంపిక

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ పోలీస్ కమిషనరేట్లక్ష విధులు నిర్వహిస్తున్న అదనపు డీసీపీ సంజీవ్తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ఎం జితేందర్ రెడ్డి త్వరలో జరగబోయే ఆలియాండియా పోలీస్ బ్యాట్మెంట్ పోటీలకు అర్హత సాధించారు. ఇటీవల హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ బ్యాట్మెంటన్ క్రీడల్లో అదనపు డీసీపీ సంజీవ్, ఏసీపీ జితేందర్ రెడ్డి 50 ఏండ్ల డబుల్స్ విభాగంలో ఫైనల్స్లో విజయం సాధించి ఆలిండియా పోటీ లకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా వరంగల్ సీపీ ఏవి రంగనాథ్ బుధవారం అభినందించడంతో పాటు రాబోవు అలిండియా పోటీల్లో విజయం సాధించాలని అన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్

నవతెలంగాణ-మరిపెడ

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియు డబ్ల్యూ (జేఐజేయు) మహబూబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. మరిపెడ మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) ద్వితీయ మహాసభలు మండల కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇంటి స్థలాలు, అక్రిడేషన్ కార్డులు అర్హులైన వారికి అందడం లేదని ఆరోపించారు. ఎన్నో ఏళ్ల కాలం నుండి జర్నలిస్టుల సమస్యల కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయు) పోరాడుతుందని మా పోరాటం ద్వారానే కొన్ని సమస్యలైనా పరిష్కరించుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అన్ని మండలాల కంటే డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండల జర్నలిస్టులు జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం పోరాటంలో ముందుంటారని గుర్తు చేశారు. మరిపెడ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నిర్మించాలని దానికి ఐదు గంటల ప్రభుత్వ భూమిని కేటాయించాలని మహాసభ తీర్మానించింది, అట్లాగే 30న మరిపెడలో జరిగే జర్నలిస్టుల అభినందన సభ విజయవంతం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చయ్య, కార్యవర్గ సభ్యులు అత్తర్ పాషా, నరేష్ తదితరులుపాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ప్రకటించారు.

నూతన కార్యవర్గం నియామకం

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సత్తార్ పాషా, ప్రధానకార్యదర్శిగా మచ్చ రాజేష్ మరిపెడ మండలకేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల నూతన కార్యవర్గాన్ని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రకటించారు. ఎన్నికలు పరిశీలకులుగా సాయి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య,మండల నూతన అధ్యక్షులుగా సత్తార్ పాషా, ప్రధానకార్యదర్శిగా మచ్చ రాజేష్లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వంకాయలపాటి తిరుమల్ రావు, పోతుల గోవర్ధన్, కోశాధికారిగా చంద్రశేఖర్,సహాయ కార్యదర్శులుగా సిలువేరు ఉపేందర్, సయ్యద్నా నవాజ్, రేఖ అశోక్,ఎన్నికయ్యారు. మరిపెడ మండల నూతన కార్యవర్గానికి టియుడబ్ల్యూజే(ఐజేయు) చిత్తనూరి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.



వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో లేబర్ కార్డు పై బుధవారం హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో 120 రకాల టెస్టులను చేశారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ దమీశెట్టి సంధ్యారాణి నరసింగం కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ యాకూబ్ పాషా, ఎంపిటిసి కోల మల్లయ్య, ఉప సర్పంచ్ పెండ్లి రమేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సోమారంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని టి. సోమారంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గ్రామ ఇంచార్జిలు మహమ్మద్ సర్వర్, బోట్ల మధు ఆధ్వర్యంలో సోమారం గ్రామ సర్పంచ్,రాపాక రేణుక, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నం లక్ష్మి నారాయణలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యం

సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని కాచికల్ గ్రామ అభివద్ధి నా లక్ష్యం అని ఆ గ్రామ సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కాచికల్ గ్రామంలో ఐదు లక్షలతో ఎస్డిఎఫ్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రభుత్వ స్కూల్ నుండి గ్రామపంచాయతీ వరకు సీసీ రోడ్డు పనులను నిర్వహించామని ఆ గ్రామ సర్పంచ్ గూగులోతు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత గ్రామ అభివృద్ధిని పట్టింపులో విఫలమయ్యారని నేడు గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధిపరిచేందుకు తన శాయశక్తులకు చేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్టు శ్రీనివాస్ వార్డు సభ్యుడు నాగరాజు పిఎసిఎస్ డైరెక్టర్ సారంపల్లి వెంకట్ రెడ్డి నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి రవి సంకినేని కిరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాకు బ్రాండ్ అంబాసిడర్లు విద్యార్థులే..

నవతెలంగాణ-చెన్నారావుపేట

స్వేచ్ఛత కార్యక్రమాలకు బ్రాండ్ అంబసిడర్లు విద్యార్థులే అని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి పర్యావరణాన్ని పరిరక్షించాలని చెన్నారావుపేట ఎంపీడీవో భారతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జన్నపురెడ్డి ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ దివస్ను పురస్కరించుకుని కేంద్ర గహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జల్ శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన తాగునీరు, పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో 2023 సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛ తా హీ సేవా' పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారని ఎంపిడిఓ ఇ.భారతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా చెత్తను తొలగించడం, వారసత్వ వ్యర్థాలను తొలగించడం, మరమ్మతులు, పెయింటింగ్, క్లీనింగ్ , చెత్త బుట్టలు, పబ్లిక్ టాయిలెట్లు, చెత్త పాయింట్లు, వ్యర్థ రవాణా వాహనాలు, మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలు, పర్యాటక ప్రదేశాలను ఎస్బిఎం వాల్ పెయిం టింగ్స్, డస్ట్ బిన్లతో నింపడం, స్వచ్ఛత క్విజ్ లు, ప్లాంటేషన్ డ్రైవ్లను స్వచ్ఛతా ప్రతిజ్ఞలు, స్వచ్ఛతా రన్ నిర్వహిస్తారని తెలిపారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ : ఎంపీఓ

ఎంపిఓ శ్రీధర్ రాజు స్వచ్ఛతా హీ సేవ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు.పరిసరాల పరిశుభ్రత- పర్యావరణ పరిరక్షణలో అందరి బాధ్యత అనే అంశం పైన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గ్రామీ ణ పారిశుధ్యంలో మన వంతు కృషి అంశాలపై చిత్రలేఖనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ షకిల్ అహ్మద్, ఉపాధ్యాయులు పి.రమణ రావు,జి.శ్రీనివాస్, కె.సంతోష్ కుమార్ పి. బాలాజీ రావు, సిహెచ్ మాధవి, వి.మమత, జి.సుందర్,కే.మాధవి, టి మురళి, కే మోహన్ రావు క్రాఫ్ట్ టీచర్ ఇందిర పాల్గొన్నారు.

కొండాపూర్ సర్పంచ్ పెద్ది సమక్షంలో బీఆర్ఎస్లో చేరిక

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ గుబ తిరుపతమ్మ రాజు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక. గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు. కొండాపూర్ పరిధి గణేష్ నగర్ మురళి నగర్ రేగులగడ్డ తండాల నుండి కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ ఇతర పార్టీలకు చెందిన 40 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని కన్నరావుపేట గ్రామానికి చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, స్థానిక నాయకులు బొమ్మిడి మనోహర్ రెడ్డి, కొండ కుమారస్వామి, కన్నరావుపేట సర్పంచ్ తంగెళ్ల నిర్మల రవీందర్, రెడ్డి, నాయకులు మామిడి శెట్టి రవి, కృష్ణారెడ్డి, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నాయక్ కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

పర్వతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ రెండవ కుమారుడు చైతన్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పలువురు నేతలు బుధవారం పరామర్శించారు. దళిత దండోరా వైరా ఇంచార్జ్ కుందూరు వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రాంచందర్, గోపనపల్లి అధ్యక్షుడు మిట్టపెల్లి నాగార్జున, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్ సీనియర్ నాయకులు సునీల్ రావు, వెంకటేశ్వరరావు, టి.సో మారం ఎంపీటీసీ సరోజన, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కిసాన్ సెల్ మండల్ ఉపాధ్య క్షులు జూలపల్లి సురేందర్ రావు, మహిళా మండలి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహిళా ఇస్లావత్ సావిత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరుపుకున్న కొత్తల పండుగ

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ఆదివాసి కోయ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పెద్దల పండుగను ఘనంగా గూడూరు ఆదివాసి పెద్దలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కోయ పెద్దలు ఐలబోయిన వీరయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా ఉత్తర కార్తె మొదటి బుధవారం రోజున కోయ సాంస్కతి సాంప్రదాయాల ప్రకారము పెద్దల పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందని, ఇది సాంస్కృతి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దొర పటేళ్లు పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, వాసం భద్రయ్య, దారం స్వామి, పూణెం సమ్మయ్య, ముయ్యబోయిన వెంకన్న, పెనుక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, అయిలబోయిన సమ్మక్క, పూణ్యం సుగుణ, వాసం భాగ్యలక్ష్మి, కుల పెద్దలు పాల్గొన్నారు.



పాఠశాలను కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్

అధ్యయన బృందం తనిఖీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కర్లపల్లిని కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ అధ్యాయన బృందం బుధవారం ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సేవలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యాయన బృందం సభ్యులు సుందర్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వం కల్పించిన ఆరోగ్య వసతులు, సౌకర్యాల పై ఆరా తీశారు. విద్యార్థులకు ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన ఆరోగ్య సలహాలు, వైద్యం అందించడం జరుగుతున్నది లేనిదీ.. స్థానిక పాఠశాల ఏ ఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ సిఎంఒ, వాగ్య, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, డిప్యుటీ వార్డెన్, బానోత్ బాలు స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం. ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలు చెల్లించాలి

నవతెలంగాణ - శాయంపేట

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలను పెంచి, పాత బకాయిలను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా స్లాబ్ రేట్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 నుండి నిరవధిక సమ్మె చేపడు తున్నట్లు తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆమె కోరారు.

ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో సకాలంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రైతు రుణమాఫీ, ఎరువుల లభ్యత, ఆసరా ఫించన్, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి, జీఓ 58, హరితహారం, పంచాయతీ భవనాల నిర్మాణం, హరితహారం, ఆయిల్ పామ్ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 33 శాతం రైతులకు ప్రభుత్వం అందించిన రుణమాఫీ సొమ్ము వేరేలా నూతన రుణాలు అందించామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని, ప్రతి నెలా లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. ఎరువుల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. జిల్లాకు కేటాయించిన ఇండ్లకు గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక చేపట్టి ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేయాలని పెండింగ్ లో జీపీ భవనాల పనుల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలని, జనవరి నాటికి ప్రతి గ్రామ పంచాయతీ భవనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగపద్మజా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, ఎల్ డిఎం రాజ్ కుమార్, ఈడిఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

గొంతుకోసుకుని సైకో హల్‌చల్...

నవతెలంగాణ కాజీపేట



కాజీపేట పట్టణంలో గంజాయి మత్తులో ఉన్న ఓ సైకో వ్యక్తి గొంతు కోసుకుని చేతిలో కత్తితో హల్‌చల్ సృష్టించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం యూపీ, ఆగ్రాకు చెందిన జితేందర్ (40) అనే వ్యక్తి గంజాయి మత్తులో ఉండి కత్తితో గొంతు, చేతులు ఎక్కడ పడితే అక్కడ కోసుకుంటూ కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన వ్యక్తి చేతుల కత్తితో రక్తం కారుతుండగా పోలీస్ స్టేషన్ కు పరుగెత్తుతుండంతో ఆ ప్రాంతంలోని జనం భయాభ్రాంతులకు గురై పరుగులు తీశారు. రక్తమడుగులో ఉన్న ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్ కు రావడంతో స్థానికంగా డ్యూటీలో ఉన్న పోలీస్‌లు జరిగిన విషయం గురించి ఆరా తీసేందుకు ప్రయత్నించారు. పోలీసులు కోసుకోవడానికి గల కారణాలు ఎంత అడిగినా చెప్పకుండ దాటవేశాడు. రక్తం మడుగులో ఉన్న ఆ వ్యక్తి దాదాపు అరగంటకు పైగా పోలీసులు వారించిన వినకుండా చౌరస్తాలో సంచరిస్తూ హంగామా చేశాడు. విపరీతంగా రక్త స్రావం జరుగుతుండడంతో వెంటనే పోలీసులు 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం ఆ సైకోను ఎంజీఎంకు తరలించారు. ఈ విషయంపై పోలీసులును వివరణ కోరగా ఆ వ్యక్తి గంజాయి మత్తులో ఉన్నాడని సమాధానం చెప్పడానికి నిరాకరిస్తున్నాడని తెలిపారు. ప్రస్తుతం చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించామని తెలిపారు.

మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

నవతెలంగాణ - హనుమకొండ



సకాలంలో బిల్లులు రాక మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు అప్పుల పాలవుతూ ఆర్థికంగా మానసిక ఆవేదనకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సమస్యల పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, వంట గ్యాస్ ధరలు పెరగడంతో వంట కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి అధ్యక్షతన హనుమకొండలోని డీఈఓ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. బిక్షపతి పాల్గొని మాట్లాడారు. 22 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు కనీస వేతనం అందక వెయ్యి రూపాయల గౌరవ వేతనంతో చాలీచాలని బతుకులతో జీవిస్తున్నారని అన్నారు. పలు సమస్యల పరిష్కారం చేయాలని రెండు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టామన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గౌరవ వేతనం రూ.3000 జులై నుండి ఇస్తున్నామని, పలు డిమాండ్లను చర్చించి పరిష్కారం చేస్తామని సమ్మె విరమించాలని కోరగా తిరిగి ప్రభుత్వ విద్యాసంస్థల్లో వంట చేయడం జరుగుతుందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయకపోవడంతో అప్పుల పాలవుతున్నారని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గతంలో ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రతి విద్యార్థికి రా 25. మెనూ ప్రకారం రూపాయలు చెల్లించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి, గడ్డం లలిత, బొంకూర్ ఐలయ్య, లేగవిజయ, దామర కవిత, ఎండి మస్తాన్, బి.. పద్మ సర్వజన.. జనగామ లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 1న గౌడ గర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హన్మకొండ



శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్కో శాసన సభ స్థానాన్ని కేటాయించాలని గౌడ జేఏసీ చైర్మన్ బైరి రవి కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని కాకతీయ గౌడ హాస్టల్ గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. బైరి రవికృష్ణ గౌడ్ హాజరై మాట్లాడుతూ రాజ్యాధికారంలో గౌడుల వాటా కోసం అక్టోబర్ 1న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్‌లో గౌడ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గౌడ్స్ మేలుకొని రాజకీయ రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో హక్కులను కాపాడుకోవాలని కోరారు. భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి గీతా కార్మికులను సమన్వయం చేస్తూ గర్జనకు అధిక సంఖ్యలో హాజరయ్యేటట్లు పనిచేయాలని అన్నారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనవాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గౌడ గర్జన సభతో అన్ని రాజకీయ పార్టీలకు భయం పట్టుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీలు కార్పొరేషన్ ఎన్నికల్లో గౌడులను అవమానించాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ నాయకులు తీగల జీవన్ గౌడ్,చిర్ర రాజు, వడ్డకొండ వేణుగోపాల్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, మార్క రవి, గొని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్, జూలూరి రంజిత్, నారగోని స్వప్న మురళి, పంజల రాజు గౌడ్, పులి మోహన్, కునూరు రంజిత్, కాసాగోని అశోక్ గౌడ్, రామగాని సుధాకర్ గౌడ్, గట్టు యుగేందర్ గౌడ్, పంజాల మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



భూమయ్య ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

నవతెలంగాణ - శాయంపేట

పరికిరాల భూమయ్య ఆశయ సాధన కోసం ఉద్యమించాలని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో బుధవారం అమరజీవి పరికిరాల భూమయ్య సంస్మరణ సభ పరకాల డివిజన్ కార్యదర్శి నీల రవీందర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. భూమయ్య ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, నేరేడుపల్లి మాజీ ఎంపీటీసీగా పనిచేశారని గుర్తు చేశారు. 40 సంవత్సరాలుగా ఓంకార్ బాటలో కొనసాగి తన బాల్యంలోనే పేద ప్రజల పక్షాన, పెత్తందారులకు వ్యతిరేకంగా పనిచేసినట్టు చెప్పారు. తన తండ్రి హత్య గావించబడినప్పటికీ కదు పేదరికంలో రజక వత్తిని కొనసాగిస్తూ, కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై అణగారిన ప్రజల పక్షాన పని చేసిన నాయకుడని అన్నారు. సోథోపల్లి, కాట్రపల్లి, పత్తిపాక, నేరేడుపల్లి, తదితర గ్రామాలలో సర్వేలు చేసి తహసిల్దార్, కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లిన పోరాటయోధుడని కొనియాడారు. భూమయ్య ఉద్యమ స్ఫూర్తి ఆదర్శమని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ భూమయ్య చిన్నప్పటినుండి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ ఉన్నారని, ప్రజల కోసం నిరంతరం పని చేసినట్టు తెలిపారు. తునికాకు కూలి రేట్ల పెంపు, పాలేరుల వేతనాల పెంపు పోరాటంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. చలివాగు ప్రాజెక్టులో దేవాదుల రెండవ దశ లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, జిల్లా విభజన సందర్భంగా శాయంపేట మండలం వరంగల్ జిల్లాలో ఉండాలని నిరంతరం పోరాటం చేసిన వారిలో భూమయ్య ఒకరని అన్నారు. ప్రజల పక్షపాతిగా ఆయన జీవితం ప్రజలకు అంకితం చేసిన భూమయ్య ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, గొనె కుమార స్వామి, జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్, మంద రవి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, సావిత్రి, కర్ర రాజిరెడ్డి, కుసుమ బాపూరావు, గుండె బోయిన చంద్రయ్య, నాగెల్లి కొమురయ్య, జిల్లా కమిటీ సభ్యులు భద్రయ్య, ఉస్మాన్, బుచ్చయ్య, శ్రీనివాసరావు, రమేష్, తిరుపతి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మేడారం వరద బాధిత చిరు వ్యాపారులకు నగదు సాయం

నవతెలంగాణ- తాడ్వాయి



ఇటీవల రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు, జంపన్న వాగు ఉధృతికి మేడారం లోని చిరు వ్యాపారులు తీవ్ర నష్టం పాలైన సంఘటనలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క, ఐ వి వై ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడంగల్ మహేష్ సహాయ సహకారాలతో మేడారం వరద బాధిత చిరు వ్యాపారులకు ఒక్కో షాపుకు వెయ్యి రూపాయల నగదు చొప్పున, మొత్తం 1 లక్ష 50 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క మాట్లాడుతూ జులైలో కురిసిన భారీ వర్షాలకు వరద బాధితులకు తనవంతు సహాయ సహకారాలు అందించానని పేర్కొన్నారు. ఐవివై ఇంటర్నేషనల్ స్కూల్, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన ప్రతి పేదవాడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న కన్నాయి గూడెం జెడ్పీటీసీ కరంచంద్ గాంధీ, తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్, గౌరవాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ముజఫర్ హుస్సేన్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు పాక సాంబయ్య, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, రంగాపురం సర్పంచ్ ఇర్ప అశ్విని సూర్యనారాయణ, బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.